జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం, 15 ఏప్రిల్ 2025 | సంపుటి: 18 | సంచిక: 38 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , చైత్రమాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 06:05 AM , సూర్యాస్తమయం : 06:33 PM. దిన ఆనందాది యోగము : శ్రీవత్స యోగము, ఫలితము: ధనలాభం , కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL  http://www.prajajyothinews.com  Mail: prajajyothidaily@gmail.com

## కంచ గచ్చిబౌలి భూముల వివాదం

సుప్రీంలో ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు

న్యూఢిల్లీ,ఏప్రిల్14(ప్రజాజ్యోతి): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలి భూములు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో కాక రేపుతున్న వేళ

మిగతా1 2లో..

## ట్యాంక్ బండ్ వరకు బిజెపి బైక్ ర్యాలీ

అంబేద్కర్‌కు నివాళి అర్పించిన నేతలు

హైదరాబాద్,ఏప్రిల్14(ప్రజాజ్యోతి): అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు బిజెపి బైకు ర్యాలీ నిర్వహించింది. బైకు ర్యాలీలో బిజెపి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, లక్ష్మణ్, పార్టీ శ్రేణులు

మిగతా 2లో..

# ధరణి స్థానంలో భూభారతి

- ప్రయోగాత్మకంగా మూడు మండలాల్లో అమలు
- జూన్ 2నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి
- సాంకేతిక సమస్యలు రాకుండా అధ్యయనం
- కొత్త పోర్టల్ ప్రారంభించిన సీఎం రేవంత్
- ధరణి ఓ పీడకల లాంటిదని సీఎం విమర్శలు
- భూ భారతిపై అవగాహన పెంచుకోండి
- చట్టం అమలు బాధ్యత కలెక్టర్లదే
- కలెక్టర్లతో సమావేశంలో సీఎం రేవంత్ స్పష్టం



హైదరాబాద్,ఏప్రిల్14(ప్రజాజ్యోతి): ధరణికి చెల్లుచీటీ పలికిన ప్రభుత్వం భూభారతి తసుకొచ్చింది. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శిల్పకళా వేదికగా సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'భూభారతి' పోర్టల్ ప్రారంభమైంది. తొలుత ఈ కార్యక్రమాన్ని మూడు మండలాల్లో అమలు చేయనున్నారు. జూన్ 2వ తేదీ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఈ పోర్టల్ అందుబాటులోకి రానుంది. ప్రజల నుంచి అవసరమైన సూచనలు స్వీకరించి, తగిన మార్పులు చేయాలని ఇప్పటికే రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ప్రజల నుంచి వచ్చే స్పందన మేరకు ఈ పోర్టల్‌ను ఎప్పటికప్పుడు ఆధునీకరించనున్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్,మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, మంత్రులు ఉత్తమ్,పొంగులేటి, పొన్నం,జూపల్లి ,మేయర్ గద్వాల విజయలక్ష్మీ పలువురు నేతలు, రెవెన్యూ అధికారులు హాజరయ్యారు. పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ.. ధరణి రాష్ట్ర రైతులకు ఒక పీడ కల లాంటిదని అభివర్ణించారు. ధరణి పోర్టల్‌తోనే తహసీల్దార్‌పై పెట్రోల్ పోసి హత్య చేసే పరిస్థితి తలెత్తిందన్నారు. గత 65 ఏండ్లుగా భూములకు సంబంధించిన

మిగతా 2లో..

### ఇచ్చిన హామీ మేరకు భూభారతి పోర్టల్

- అన్ని రాష్ట్రాల్లో చట్టాలను అధ్యయనం చేసి రూపొందించాం
- దొరలకు, భూస్వాములకు అనుకూలంగా ధరణి
- అందుకే దానిని బంగాళాఖాతంలో విసిరేసాం
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి
- తెలంగాణలో ఇది చారిత్రాత్మకరోజు
- భూభారతి ప్రారంభంపై డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్,ఏప్రిల్14(ప్రజాజ్యోతి): గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ రైతులకు ప్రయోజనకరంగా లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దొరలకు, భూస్వాములకు అనుకూలంగా ధరణి పోర్టల్‌ను రూపొందించారని విమర్శించారు. 'భూ భారతి' పోర్టల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రైతులకు కంటి మీద నిద్రలేకుండా చేసే చట్టం చేసిందని ఆరోపించారు. ధరణి ఆరాచకాల ఫలితం అసెంబ్లీ ఎన్నికల్లో

మిగతా 2లో..

## పర్యావరణ విధ్వంసంలో కాంగ్రెస్ బిజీ

- మేం రక్షణకు పాటుపడుతుంటే.. వారు ధ్వంసం చేస్తున్నారు
- హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని విమర్శలు
- అంబేద్కర్‌ను కాంగ్రెస్ అడుగడుగునా అవమానించింది
- వక్ఫ్ చట్టాన్ని దుర్వినియోగం చేసిన కాంగ్రెస్
- హిస్సార్ విమానాశ్రయం ప్రారంభంలో ప్రధాని మోదీ



చండీఘడ్,ఏప్రిల్14(ప్రజాజ్యోతి): అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందని ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ప్రధాని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ప్రధాని మోదీ మండిపడ్డారు. హర్యానా రాష్ట్రంలో హిసార్ ఎయిర్‌పోర్టుని ప్రధాని మోదీ ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన్ని స్మరించుకున్నారు. హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే.. తెలంగాణలో అటవీ సంపదను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌కు కాంగ్రెస్ పార్టీ చేసిన అవమానం మనం ఎప్పటికీ మర్చిపోకూడదని ప్రధాని మోదీ అన్నారు. అంబేద్కర్ జీవించి ఉన్నప్పుడు, ఆ పార్టీ ఆయన్ను పదే పదే అవమానించిందని

మిగతా 2లో..

## అరుదైన గోల్కొండ నీలం వజ్రం వేలం

జెనీవా వేదికగా వచ్చేనెల 14న వేలంపాట

న్యూఢిల్లీ,ఏప్రిల్14(ప్రజాజ్యోతి): అలనాటి విలువైన అరుదైన గోల్కొండ నీలం వజ్రం ఇక వేలానికి రానుంది. గతంలో ఈ వజ్రానికి ఇండోర్, బరోడా మహారాజులు యజమానులుగా ఉండేవారు. వచ్చే నెల 14వ తేదీన జరిగే క్రిస్టి వజ్రాల వేలం పాటలో ,ఈ వజ్రం దాదాపుగా రూ 300 కోట్ల వరకూ పలుకుతుందని భావిస్తున్నారు. జెనీవాలో జరిగే ఈ వేలంలో ప్రముఖ వజ్రాల వ్యాపారులు పాల్గొంటారు. ఓ నాజూకైన ఉంగరంలో పొదిగి ఉండే ఈ వజ్రం ధర మొత్తం మీద రూ 430 కోట్ల వరకూ పలుకుతుందని విశ్లేషిస్తున్నారు. 23.24 క్యారెట్ల బరువుతో ఉండే ఈ వజ్ర ఖచిత ఉంగరాన్ని ప్రఖ్యాత జువెలర్ సంస్థ జార్ తయారు చేసింది. ఉనికి తగ్గట్లుగానే రాజరికపు కళ, అసాధారణ వైవిధ్యపు రంగు , అనితర సాధ్యపు పరిణామంతో ఈ వజ్రం ఉంటు-ంది. ప్రపంచంలోనే ఇది అత్యంత అరుదైన వజ్రరాజం అని క్రిస్టి ఇంటర్నేషనల్ సంస్థ అధినేత రాహుల్ కడాకియా తెలిపారు. వేలానికి అందరిని ఆహ్వానించారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

- వర్గీకరణ అమలుచేస్తూ ఉత్తర్వులు
- ఎన్నో ఏండ్ల పోరాటానికి చట్టబద్ధత వచ్చింది
- మంత్రులతో కలసి సీఎం రేవంత్ ఉత్తర్వులు
- ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ
- మంత్రులు ఉత్తమ్, దామోదర వెల్లడి
- అంబేద్కర్‌కు ఘనంగా నివాళి
- పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన సీఎం



హైదరాబాద్,ఏప్రిల్14(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న ఉద్యమానికి ఇది ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవనుందని ప్రభుత్వం పేర్కొంది.. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం ప్రకారం, మొత్తం 56 ఎస్సీ కులాలను మూడు విభాగాలుగా వర్గీకరించింది. మూడు గ్రూపులుగా విభజన, రిజర్వేషన్ల కేటాయింపు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రూప్–ఆ లో అత్యంత వెనుకబడిన కులాలకు 1 శాతం రిజర్వేషన్, గ్రూప్–ఇ లో మధ్యస్థ లబ్దిదారులకు 9 శాతం రిజర్వేషన్, గ్రూప్– ఈలో మెరుగైన స్థితిలో ఉన్న కులాలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఈ విధంగా మొత్తం 15 శాతం రిజర్వేషన్లను వర్గీకరించిన రూపంలోనే కొనసాగించనున్నారు. ఈ వర్గీకరణ సామాజిక న్యాయానికి, సమతా స్థాపనకు దోహదపడుతుందని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి

మిగతా 2లో..

## గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్‌కు రక్షణ

- ముసాయిదా బిల్లు రూపకల్పనకు సీఎం ఆదేశం
- ప్రజావాణి సమస్యలు సత్వర పరిష్కారం
- అధికారులకు సూచించిన సీఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్14(ప్రజాజ్యోతి): గిగ్ అండ్‌ప్లాట్‌ఫామ్ వర్కర్స్' కు మేడే సందర్భంగా ప్రభుత్వం శుభవార్త అందించబోతోంది. వారి రక్షణకు చర్యలకు ఉపక్రమించింది. ఈ మేరకు బిల్లు ముసాయిదా సిద్ధం చేయాలని కార్మిక శాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. గిగ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించేలా బిల్లు రూపొందించాలన్నారు. గిగ్ వర్కర్ల భద్రతపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. వారికి బీమా, ఇతర హక్కులు కల్పించేలా బిల్లు ఉండాలన్నారు. బిల్లు ముసాయిదాను ఆన్‌లైన్‌లో పెట్టాలని.. ప్రజల అభిప్రాయాన్ని సేకరించాలని సీఎం ఆదేశించారు. సూచనలను తీసుకొని, వాటిని పరిశీలించి తుది ముసాయిదాను రూపొందించాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు.

మిగతా 12లో..

## నేడు సీఎం రేవంత్ అధ్యక్షతన సీఎల్పీ భేటీ

ప్రధాన అంశాలపై దిశానిర్దేశం చేయనున్న రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్14(ప్రజాజ్యోతి): ఈ నెల 15న మంగళవారం కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించనున్నారు. శంషాబాద్‌లోని నోవాటెల్‌లో ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈ సీఎల్పీ సమావేశం జరగనుంది. ఇందులో నాలుగు అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు. భూ భారతి, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఎస్సీ–ఎస్టీ వర్గీకరణపై చర్చ ఉండనుంది. ఈమేరకు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రభుత్వ

మిగతా 12లో..

# గచ్చీబౌలి భూముల్లో చెట్లను నరకలేదు

జంతువులను కూడా చంపలేదు

తెలంగాణపై ఎందుకిలా మాట్లాడారో ప్రధాని చెప్పాలి

మోడీ వ్యాఖ్యలపై మండిపడ్డ భట్టి, శ్రీధర్ బాబు



హైదరాబాద్,ఏప్రిల్14(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతోందని కంచ గచ్చిబౌలి భూములను ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ప్రభుత్వం తిప్ఇపకొట్టింది. ప్రధాని మోడీ వ్యాఖ్యలకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఘాటుగా స్పందించారు. తెలంగాణ గురించి ప్రధాని మోడీ ఎందుకు అలా మాట్లాడారో మాకు తెలియదు. కానీ కంచ గచ్చిబౌలి భూముల్లో మేం చెట్లను నరకలేదు.. జంతువులను చంపలేదని స్పష్టం చేశారు. అడవులను పెంచి ప్రకృతిని కాపాడటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉందని.. వాస్తవాలను కోర్టుకు తెలియజేస్తామని పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలిలో అటవీ భూమి లేదని.. ఆ భూముల్లో వివిధ సంస్థలు ఉన్నాయన్నారు.

మిగతా 12లో..

## కారులో చిన్నారుల ఆట డోర్‌లాక్ పడడంతో ఊపిరాడక మృతి

చేవెళ్ల,ఏప్రిల్14(ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం దామరగిద్దలో విషాదం చోటు చేసుకుంది. బంధువుల వివాహానికి వచ్చిన వారి చిన్నారుల మృతి కలకలం రేపింది. గ్రామంలో తీవ్ర విషాదం అలముకుంది. ఆడుకుంటూ వెళ్లిన చిన్నారులు ..కారు డోర్లు లాక్ పడటంతో అందులో ఆడుకుంటున్న

మిగతా 2లో..

## మద్యం కుంభకోణంలో సిట్ దర్యాప్తు ముమ్మరం

రాజ్ కసిరెడ్డి ఇళ్లు, కార్యాలయాలలో తనిఖీలు

హైదరాబాద్,ఏప్రిల్14(ప్రజాజ్యోతి): వైకాపా హయాంలో ఏపిలో జరిగిన మద్యం కుంభకోణంపై సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. మద్యం కుంభకోణంలో నాటి ప్రభుత్వ పెద్దల తరఫున అన్నీ తానై వ్యవహరించారనే అభియోగాలు ఎదుర్కొంటు-న్న కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి (రాజ్ కసిరెడ్డి)కి చెందిన ఇళ్లు, కార్యాలయాల్లో సిట్

మిగతా 2లో..

# పటిష్ట రాజ్యాంగానికి పునాదివేసిన అంబేడ్కర్

ఆయన ఆలోచనా విధానాలే దేశానికి శ్రీరామరక్ష

అంబేద్కర్ చూపిన మార్గంలోనే తెలంగాణ సాకారం

దళితులకు అభయహస్తం ఎప్పుడిస్తారో చెప్పాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

హైదరాబాద్,ఏప్రిల్14(ప్రజాజ్యోతి): కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆధునిక భారతావనికి పునాదులు వేశారని తెలిపారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదని వెల్లడించారు. ఆయన వల్లనే తెలంగాణ కల సాకారమయ్యిందని అన్నారు. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అని చెప్పారు. అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టారన్నారు. దళితబంధు లాంటి పథకాన్ని అమలు చేసిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ అన్నారు. అబద్ధపు ప్రచారంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని, దళితులకు అంబేద్కర్ అభయహస్తం ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రూ.12 లక్షల కాదుకదా.. 12 రూపాయలు కూడా ఇవ్వరని విమర్శించారు. హైదరాబాద్

మిగతా 2లో..



## అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

**లాల్ జెండా, నీల్ జెండా ఏకమవ్వాలి, ఎర్ర కోటపై ఎగురాలి**

**బెల్లంపల్లి, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి పార్టీ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత, దళితుల ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్




అంబేద్కర్134వ జయంతిని ఎంసీపీఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసుపులేటి వెంకటేష్, ఎంసీపీఐయు పార్టీ పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ తన జీవితాన్ని దళితుల అభ్యున్నతి కోసం,మనుధర్మాన్ని తుద ముట్టించడం కోసం,సమాజంలో దళితులు గౌరవంగా బ్రతకడం కోసం,ఆర్థికంగా, రాజకీయంగా,సామాజికంగా ఎదగడం కోసం అంకితం చేశాడని, రాజ్యాంగంలో ఎన్నో హక్కులు పొందుపర్చడాని,అగ్రవర్ణాలపై ఆయన ఎన్నో పోరాటాలు జరిపాడని, గుడిమెట్లు,బడిమెట్లు ఎక్కే వీలు కల్పించాడని,మనిషిని మనిషిగా చూడని మనుధర్మ శాస్త్రాన్ని మంటల్లో కలిపాడని,బహుజన రాజ్యం రావాలని కలలు కన్నాడని,హిందు మతాన్ని బౌద్ధమతాన్ని స్వీకరించాడని,సమాన హక్కులు ప్రతిమనిషికి అందించాలని కోరాడని, ఈ దేశంలో అంటరానితనం పోవాలని అహర్నిశలు కృషి చేశాడని,ఆ మహనీయుని స్ఫూర్తితో ఆయన ఆశయ బాటలో పయనించాలని,ఈ దేశంలో లాల్ నీల్ జెండాలను ఏకం చేసి మార్క్సిజం, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అమలుచేయాలని అన్నారు,ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయు జిల్లానాయకులు ఎం సిపిఐయు మండల కార్యదర్శి ఆరెపల్లి సతీష్, ఎంసీపీఐయు పార్టీ జిల్లా నాయకులు కొండ శ్రీను, తోగరి రాహుల్ ఆకాష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు





**బెల్లంపల్లి, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని, నెన్నెల కోణంపేట, గొల్లపల్లి, మెట్టుపల్లిలో పరంపూజ్య ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబెడ్కర్ జయంతి సంద ర్భంగా అంబెడ్కర్ యువజన సంఘం నాయకులు పంచశీల్ జెండా అవిస్కరిం చారు. అనంతరం సాయంత్రం మండల కేంద్రంలో శోభ యాత్ర నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా భారత దేశ ఖ్యాతిని పెంచిన ఘనుడు, అంటరాని తనం అస్పృశ్యత, నిరక్ష రాస్యత లను రూపు మాపి అనగారిన వర్గాల ప్రజలకు హక్కులలో వాటా కల్పించిన మహాను భావుడు డాక్టర్ అంబెడ్కర్ అలాంటి వ్యక్తి మన దేశంలో పుట్టడం గర్వించదగ్గ విషయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ జడ్పీటీసీ సభ్యులు కొడిపే భారతి శంకర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గట్టు మల్లేష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు దాగం.రమేష్, మాజీ సర్పంచ్‌లు బాపు, శివప్రసాద్, గొల్లపల్లి కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, దుర్గం మల్లేష్, సయ్యద్ ఫైజోద్దీన్,రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా 134 అంబేద్కర్ జయంతి వేడుకలు

- భారత రాజ్యాంగా నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 14 :** బజార్ హత్నూర్ మండల కేంద్రంలో తాసీల్దార్ కార్యాలయంలో బాబాసాహెబ్ భీమ్రావు అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు తాసిల్దార్ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం. తాసిల్దార్ మాట్లాడుతూ. ఇలాంటి మహనీయులు దేశానికి పెట్టిన భారత రాజ్యాంగం నిర్మాత ఒక గొప్ప నాయకుడు ప్రభుత్వ న్యాయ శాఖ కేంద్ర మంత్రివర్యులుగా కూడా పని చేయడం భారత రాజ్యాంగం నిర్మించడంలో ప్రపంచ దేశాలన్నీ తిరిగి అన్ని దేశాల రాజ్యాంగాన్ని చదివి మనది భారత రాజ్యాంగాన్ని ప్రపంచంలో ఒక గొప్ప రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని దేశవ్యాప్తంగా ఘనంగా జయంతి జరుపుకోవడం భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అణగారిన ప్రజానీకం కోసం అట్టడుగున్నవారిని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కొన్ని రిజర్వేషన్లు ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించడంలో కీలక పాత్ర పోషించిన బాబాసాహెబ్ అంబేద్కర్ నేడు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిన మహనీయుడు వారి అడుగుజాడల్లో భారతదేశం అంతా నడవాలని అన్నారు. అంతేకాకుండా దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రిజర్వేషన్లు కుల నిర్మూలన అంటరానితనం నిర్మల కొరకు ఆరు నిమిషాలు కష్టపడి దేశాన్ని గాడిలో పెట్టిన మహనీయుడు ఇలాంటి వారి జయంతులు ప్రపంచవ్యాప్తంగా జరుపుకోవడం చాలా గౌరవంగా ఉంది అన్నరు.ఈ కార్యక్రమంలో. రెవెన్యూ సిబ్బంది. డిప్యూటీ తాసిల్దార్.హిరాలాల్. ఆర్ ఐ నూర్సింగ్.కరుణాకర్ రెడ్డి. మెహరాజ్. స్రవంతి. నరేష్. వికాస్.రమేష్. ఆశాతాయి. మరియు మండల ప్రముఖులు. మాజీ జెడ్పిటిసి నరసయ్య. జల్కే పాండురంగ్.పో రెడ్డి శ్రీనివాస్ నాణెం రమణ.చత్రపతి. అల్కే గణేష్. పెద్ద కాపు శివుడు. ఘనంగా నివాళులర్పించారు.

# దళితుల పాలిట దేవుడు అంబేద్కర్





- ఆయన లేకుంటే మాకు మనుగడే లేదు
- ఘనంగా అంబేద్కర్ జయంతి
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి

**బెల్లంపల్లి, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి) :** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లేకుంటే దళితులకు, గిరిజనులు, బలహీన వర్గాలకు మనుగడే లేదనీ, ఆయనే మా పాలిట నిజమైన దేవుడు అనీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు. సోమవారం రోజున అంబేద్కర్ జయంతిని బెల్లంపల్లి పట్టణంలో, తాండూరు, మాధారంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ వాడవాడలో జయంతి వేడుకలు ఘనంగా జరపాలి అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు. నేటి నుండి ఈ నెల 25 వరకు అంబేద్కర్ జయంతి వేడుకలు అన్ని గ్రామాల్లో, వార్డుల్లో నిర్వహించాలని అన్నారు. ఈ రోజు జిల్లాలోని అన్ని మండలాల్లో అంబేద్కర్ విగ్రహాల శుద్ధి కార్యక్రమం జరిగింది. భారత రాజ్యాంగ పీఠిక చదివి కార్యకర్తలతో ప్రమాణం చేయించాడు. ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని రాసిన మహానుభావుడు అన్నారు. ఆయన అన్ని వర్గాల నాయకుడు అని అన్నారు. మహిళల కోసం ప్రత్యేక హక్కులు కల్పించాడని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కల్పించి వారి పాలిట దేవుడయ్యాడని అన్నారు. కానీ నేటికీ అంబేద్కర్ విగ్రహాల ధ్వంసం, అవమానించడం దుర్మార్గం అన్నారు. కాంగ్రెస్ పాలనలో అంబేద్కర్ ను అవమానించారని, ఆయనకు భారతరత్న కూడా ఇవ్వలేదని తెలిపారు. కానీ ఇప్పుడు జైభీమ్, జై రాజ్యాంగం అని కపట నాటకం ఆడుతున్నారని, కాంగ్రెస్ నైజాన్ని గమనించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నరేంద్ర మోడీ అంబేద్కర్ దేశానికి చేసిన సేవల్ని గుర్తించి పంచ తీర్థాల అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, జిల్లా అధికార ప్రతినిధి కృష్ణ దేవరాయలు, తాండూరు మండల అధ్యక్షులు భరత్ కుమార్, పట్టణ అధ్యక్షురాలు కళ్యాణి, సీనియర్ నాయకులు కేశవరెడ్డి, మద్దెర్ల శ్రీనివాస్, తుకారాం , జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రావణ్ కుమార్, పుట్ట కుమార్, ఎస్సీ మోరచ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి, కల్లేపల్లి నవీన్, నర్సింగ్, యువ నాయకులు అరవింద్, సంగీత, శీతల్ మండల నాయకులు పాల్గొన్నారు.

## బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

- రైల్వే స్టేషన్ వద్ద విగ్రహానికి పూలమాలలు వేసిన వ్యవస్థాపకులు సేవకులు
- అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం పంపిణీ






**బెల్లంపల్లి, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి పట్టణంలోని బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత, దళితుల ఆశాజ్యోతి డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా రైల్వే రడగంబాల బస్తీలో గల సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ భవన్ లో కేక్ కట్ చేశారు. అనంతరం బెల్లంపల్లి రైల్వే స్టేషన్ ఏరియాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఆ వెంటనే అక్కడే అన్నార్తులకు, పేద ప్రజలకు సాయిభోజన్ అన్నదానం పంపిణీ చేసినట్లు బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్– రాజేశ్వరి తెలిపారు.

**అంబేద్కర్ స్ఫూర్తితో సేవలు :** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని పేర్కొన్నారు. అందరూ ఆయన బాటలో నడవాలని ఆకాంక్షించారు.

రాజ్యాంగ రచన ద్వారా ఆయన అందించిన ఫలాలను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ మంచి భవిష్యత్తును పొందాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ –రాజేశ్వరి, ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సేవకులు, పోతరాజుల తిరుపతి, కాడపాక మహేందర్, ఆళ్ల రాజశేఖర్ త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్, ఇందు, బస్తి ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచం గర్వించే రాజ్యాంగం రచించిన మహోన్నత వ్యక్తి డా.బి.ఆర్. అంబేద్కర్: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క







**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** ప్రపంచం గర్వించే ప్రజాస్వామ్యహిత రాజ్యాంగం రూపొందించిన మహోన్నత వ్యక్తి, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి.ఆర్. అంబేద్కర్ అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐ. బి. చౌరస్తాలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి.ఎ.భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల నియోజకవర్గ శాసనస భ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కేంద్రంలో 300 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మితమవుతున్న ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లాలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధిత శిలాఫలకాలను రాష్ట్ర సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్, కమ్యూనికేషన్స్, ఇండస్ట్రీస్, కామర్స్, లెజిస్లేటివ్ ఎఫైర్స్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని అన్నారు. దేశ ప్రజలు గర్వించేలా భారతరత్నగా అంబేద్కర్‌ను గౌరవించుకోవడం జరిగిందని, అంబేద్కర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజా సంక్షేమం, దేశ అభివృద్ధి కోసం ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. మున్సిపల్ సాధారణ నిధులు నుండి 72 లక్షల రూపాయల వ్యయంతో మంచిర్యాల పట్టణంలోని ఐ.బి. చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా ప్రజల సంక్షేమం కోసం 300 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను శరవేగంగా చేయడం జరుగుతుందని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల రక్షణ కొరకు 256 కోట్ల రూపాయల వ్యయంతో కార్మల్ పాఠశాల నుండి గోదావరి వరకు కరకట్ట నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. 195 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు భవనాల శాఖ పరిధిలో 4 పనులు, మున్సిపాలిటీ శాఖ నందు 30 కోట్ల రూపాయలు, ఎన్.పి.డి.సి.ఎల్. శాఖ పరిధిలో 32 కోట్ల రూపాయలతో 4 పనులు, పంచాయతీరాజ్ పరిధిలో దాదాపు 17 కోట్ల రూపాయలతో 2 పనులు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. పరిధిలోని 31 పాఠశాలలలో 12 కోట్ల 50 లక్షల రూపాయలతో పనులు, గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో 13 కోట్ల రూపాయల పనులు, సింగరేణి పరిధిలో 12 కోట్ల రూపాయలతో 2 పనులు కలుపుకొని మొత్తం 22 శిలాఫలకాలు ఆవిష్కరించడం జరిగిందని, మంచిర్యాల అభివృద్ధికి అందరం సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణతో సురక్షిత భారతాన్ని నిర్మిద్దాం : కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** అగ్ని ప్రమాదాల నివారణ పట్ల ప్రజలలో అవగాహన కల్పించి సురక్షిత భారతాన్ని నిర్మిద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ నందు జాతీయ అగ్నిమాపక వారోత్సవాల సంబంధిత కరపత్రాలు, గోడప్రతులను



అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నివారణలో భాగంగా జాతీయ అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 20వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణ పట్ల ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా జిల్లాలోని 4 అగ్నిమాపక కేంద్రాల అధికారులు, అగ్నిమాపకులు, వివిధ రకములైన ఆవరణలు అనగా ఆసుపత్రులు, సినిమా థియేటర్స్, రైల్వే స్టేషన్, ఫంక్షన్ హాల్స్, పాఠశాలలు, కళాశాలలు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ రకాల వ్యాపార, వాణిజ్య భవనములు, గోదాములు మొదలగు ఆవరణలు సందర్శించి అగ్ని ప్రమాదముల పట్ల ముందు జాగ్రత్త చర్యలు తీసుకొనుట, అందుబాటులో ఉన్న అగ్నిమాపక పరికరముల పట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టి వారికి అగ్ని ప్రమాదముల నివారణపై అవగాహన కార్యక్ర మాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి, జన్నారం, చెన్నూర్ ప్రాంతాలలోని అగ్నిమాపక కేంద్రాల అధికారులు వారి కేంద్రాల పరిధిలో అగ్ని ప్రమాదాల నివారణ పై విస్తృత స్థాయి ప్రచారం చేపట్టాలని, అత్యవసర సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించాలని తెలిపారు. మంచిర్యాల అగ్నిమాపక కేంద్రం పరిధిలో 8712699195, 8712699194, బెల్లంపల్లి అగ్నిమాపక కేంద్రము 8712699199, 8712699198, జన్నారం అగ్నిమాపక కేంద్రము 8712699197, 8712699196, చెన్నూర్ అగ్నిమాపక కేంద్రం 8712699201, 8712699200 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 14( ప్రజాజ్యోతి) :** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా రామకృష్ణాపూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్కెపి సిహెచ్పి ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ప్రెస్ క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమానికి రామకృష్ణాపూర్ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ మిట్టపల్లి సంతోష్ కుమార్ హాజరై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతు అంబేద్కర్ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి, అసాధారణంగా జీవించి, అసమాన్యంగా భారతదేశ చరిత్రను మలిచిన నేత అంబేద్కర్ అణగారిన వర్గాలకు స్వరమవుతూ చదువు ద్వారా చైతన్యాన్ని రాజ్యాంగం ద్వారా హక్కులను అందించిన మహానాయకుడని కొనియాడారు. ఆయన నాయకత్వం లేకపోతే మనం అనుభవిస్తున్న స్వేచ్ఛలు, సమానతలు, హక్కులు ఇంత బలంగా ఉండేవి కావేమో ఇలాంటి మహానుభావుడిని ఏప్రిల్ 14న ఆయన జయంతి సందర్భంగా గుర్తుచేసుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రామకృష్ణాపూర్ ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ ఎరుకల బుచ్చిబాబు, ట్రెజరర్ కూరపాటి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వేల్పుల కిరణ్, వైస్ ప్రెసిడెంట్ ఎరవెల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ మారేపల్లి సాయికుమార్, పిల్లి రవి కిరణ్, డొలకల సంతోష్ కుమార్, గంజి సతీష్, బద్రి సంతోష్ కుమార్‌లు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి టౌన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు




**బెల్లంపల్లి ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బిజేపి బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యం లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ రాజ్యాంగ సృష్టి కర్త అయిన అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజీ,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడి రమేష్ సంతోషకరంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు శనిగారపు శ్రావణ్,సీనియర్ నాయకులు బుర్రెడ్ల కేశవరెడ్డి, డాక్టర్ బ్రహ్మానందం, తాండూర్ మండల ఇంచార్జ్ మద్దర్ల శ్రీనివాస్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కోడి సురేష్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గోమాస కమల,లీగల్ సెల్ నియోజకవర్గం కన్వీనర్ గోలి శ్రీనివాస్,ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడు ఎరుకల నర్సింగ్,పట్టణ ఉపాధ్యక్షురాలు ఉప్పులేటి స్రవంతి,కునిరాజుల అరవింద్,గౌస్ షేక్ బాబా, కోదాటి కళావతి, పుల్లూరి రాము,కార్యకర్తలు,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా 134 అంబేద్కర్ జయంతి వేడుకలు

– భారత రాజ్యాంగా నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి





**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 14 :** బజార్ హత్నూర్ మండల కేంద్రంలో బాబాసా హెబ్ భీమ్రావు అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు కానింది ఉకంద్రావ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమా లలు వేసి ప్రతి ఒక్కరూ నివాళులర్పించారు. అనంతరం. నాయ కులు, గ్రామ పెద్దలు వారు మాట్లాడుతూ. ఇలాంటి మహనీయులు దేశానికి పెట్టిన భారత రాజ్యాంగం నిర్మాత ఒక గొప్ప నాయకుడు ప్రభుత్వ న్యాయ శాఖ కేంద్ర మంత్రివర్యులుగా కూడా పని చేయడం భారత రాజ్యాంగం నిర్మించడంలో ప్రపంచ దేశాలన్నీ తిరిగి అన్ని దేశాల రాజ్యాంగాన్ని చదివి మనది భారత రాజ్యాంగాన్ని ప్రపంచంలో ఒక గొప్ప రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని దేశవ్యాప్తంగా ఘనంగా జయంతి జరుపుకోవ డం భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అణగారిన ప్రజానీకం కోసం అట్టడు గున్నవారిని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కొన్ని రిజర్వేషన్లు ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించడంలో కీలక పాత్ర పోషించిన బాబాసాహెబ్ అంబేద్కర్ నేడు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిన మహనీయుడు వారి అడుగుజా డల్లో భారతదేశం అంతా నడవాలని అన్నారు. అనంతరం. మాజీ జెడ్పిటిసి మల్లెపూల నరసయ్య మాట్లాడుతూ. అంతేకాకుండా దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రిజర్వేషన్లు కుల నిర్మూలన అంటరానితనం నిర్మల కొరకు ఆరు నిమిషాలు కష్టపడి దేశాన్ని గాడిలో పెట్టిన మహనీయుడు ఇలాంటి వారి జయం తులు ప్రపంచవ్యాప్తంగా జరుపుకోవడం చాలా గౌరవంగా ఉంది అన్నరు. ఈ కార్యక్రమంలో మండల ప్రముఖులు. జల్కే పాండురంగ్.పో రెడ్డి శ్రీనివాస్ నాణెం రమణ. అల్కే గణేష్. పెద్ద కాపు శివుడు. మురళీకృష్ణ.పర్స సాయన్న. మరియు అంబేద్కర్ సంఘ నాయకులు కానిందే మాధవ్. భగత్ అనిల్, సంఘ స్తులు, హరిజనులు. పెద్దలు. మహిళలు పిల్లలు ఘనంగా నివాళులర్పించారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి) :** రామకృష్ణాపూర్ పట్టణంలోని ఏరియా హాస్పి టల్‌లో డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాస్పిటల్ డివైసిఎంఓ డాక్టర్ ప్రసన్నకు మార్, డివైసిఓ ప్రభాకర్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, అంబేద్కర్ స్ఫూ ర్తితో నేటి యువత ముందుకు వెళ్లాలని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. అనంతరం వక్తలు డాక్టర్ శ్రీకాంత్, ఫీట్ సెక్రెటరీ నాగేంద్ర బట్టు,హాస్పిటల్ పిఏ కృష్ణమూర్తి, ఐఎన్టియూసి సెంట్రల్ కమిటీ మెంబర్ సులోచన, మల్లేష్, అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఏరియా హాస్పిటల్ అంబేద్కర్ సంఘం ప్రెసిడెంట్ నక్క సురేష్ బాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యవర్గం సభ్యులలో కాదాసి శ్రీనివాస్, మల్లేష్, సంతోష్, రాజబాబు, విజయలక్ష్మి, రామా రావు, సిస్టర్ సుశీల, విమల, కుమారి, సుగుణ, సిస్టర్స్ బృందం అసిస్టెంట్ నర్సింగ్ సూపర్డెంట్ పుష్ప హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బలహీనవర్గాల ఆశాజ్యోతిగా నిలిచి,నేటి యువతకు ఆదర్శంగా నిలిచిన మహనీయుడు అంబేద్కర్: జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

గద్వాల ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి):
జిల్లా పోలీస్ కార్యాలయం లో ఘనంగా డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి. భారత రాజ్యాంగ నిర్మాత, దళిత హక్కులకు మార్గదర్శకుడు,డా.బాబసాహెబ్ అంబేద్కర్ 134వ,జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు పూలమాల వేసి,ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,చిన్న తనం నుండే కుల వ్యవస్థను ఎదుర్కొంటూనే ఉ






న్నత విద్యను అభ్యసించి ఒక ప్రముఖ భారతీయ న్యాయవాదిగా,ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్త గా ఎదిగారని, అంటరానితనం,కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని,విదేశాలలో విద్యను అభ్యసించి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపడేలా అతి పెద్ద ప్రజస్వామ్య భారత రాజ్యాంగ%శీ% ను తన ఆద్వర్యంలో రచించి దిశ నిర్దేశం చేశారని,స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా,బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచి నేటి యువతకు అదర్శంగా నిలిచిన మహానీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్పి వై. మొగిలయ్య,ఏ.ఓ సతీష్ కుమార్,ఆర్.ఐ వెంకటేష్, గద్వాల్ టౌన్,రూరల్ ఎస్సై లు కల్యాణ్ కుమార్,శ్రీకాంత్,డీసీ అర్బీ ఎస్సై రజిత,ఆర్.ఎస్సై లు రామకృష్ణ,చంద్ర కాంత్, ఐటీ,డీసీ అర్బి,ఎస్బి విభాగాల సిబ్బంది,సాయుధ దళ సిబ్బంది పాల్గొన్నారు.

## సళేశ్వరం జాతరలో చివరి రోజు అపశ్రుతి

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 14,ప్రజా జ్యోతి :
సళేశ్వరం జాతర చివరి రోజు స్వల్ప అపశ్రుతి జరిగింది.రద్దీ అధికంగా ఉండడంతో బస్సులో



సీటు పట్టేందుకు వెళ్లి ఓ మహిళ గాయపడిన సంఘటన చోటుచేసుకుంది.దర్శనం అనంతరం మహిళ రాంపూర్ పెంట వద్ద బస్సు రాగానే సీటు కోసం పరిగెత్తగా డ్రైవర్ బస్సును తిప్పి పెట్టడానికి ప్రయత్నించడం తో మహిళ వెనక నుంచి వచ్చి టైర్ కింద పడిపోవడం తో ఆమె కాలికి తీవ్ర గాయం కాగా డ్రైవర్ బ్రేక్ వేయడంతో పెద్ద ప్రమాదమే తప్పింది.

## డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలి:ఎం ఆర్ పి ఎస్,కే టి దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్య మాదిగ

గద్వాల ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి):
సోమవారం కే టి దొడ్డి మండల కేంద్రంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ,జయంతి సందర్భంగా గువ్వల గిన్నె జంబయ్య డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి



నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,నవభారత నిర్మాణంలో డా.బి.ఆర్.అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైందన్నారు.సమాజంలో అంటరానితనం, బానిసత్వం,అస్పృశ్యతల నిర్మూలనకు, వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసి,అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్కే దక్కుతుందని అన్నారు.అందరూ సమానంగా,ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు, రిజర్వేషన్లు,అన్ని వెనుకబడిన వర్గాలకు సమానత్వం రావడానికి ముఖ్య కారణం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పోరాటమే అని కలెక్టర్ అన్నారు.విద్యను వ్యక్తిగత అభివృద్ధి,సమాజ మార్పు,సమానత్వం సాధించడంలో కీలకమైన సాధనమని విశ్వసించి,వారి ఇచ్చిన విద్య ప్రాముఖ్యతను మనం కూడా అనుసరించి,సమాజంలో అభివృద్ధి సాధించడంలో భాగస్వామ్యం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కే టి దొడ్డి మండలం ఎస్సై బి శ్రీనివాసులు,జోగులాంబ గద్వాల జిల్లా మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్వ నల్ల హన్మంతు,మాజీ సర్పంచ్ ఉరుకుందు,ఎం ఆర్ పి ఎస్ కే టి దొడ్డి మండల సీనియర్ నాయకులు మసీదు తాయప్ప,పెద్దరెడ్డి, నక్కలినర్సింలు, విష్ణు,నర్సిలు, యుగంధర్ గౌడ్,ఈరన్న,కొండయ్య,టీచర్ గోవిందు,వీరేష్,డీలర్ కృష్ణ,తిరుపతి,రామకృష్ణ, జంగిలప్ప, అసలునర్సింలు, ఉలిగప్ప,సురేష్,వీరేష్,నర్సింహా, అంపన్న,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించిన హుస్సేన్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్14: అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు హుస్సేన్.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పదవ బెటాలియంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

### – భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన సమరయోధుడు బిఆర్ అంబేద్కర్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 14:
అల్లంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో పదవ బెటాలియంలో భారత రాజ్యాంగ నిర్మత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



134వ జయంతిని బెటాలియన్ కమాండెంట్ ఎన్ వి సాంబయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం కమాండెంట్ మాట్లాడుతూ..భారత రాజ్యాంగ రూపకల్పనలో ప్రముఖ పాత్ర పోషించిన సమరయోధుడు రాజ్యాంగ రూపశిల్పి, మరియు సమగ్ర భారతదేశ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,సమాజంలో ఎన్నోఅవమానాలను,అసమానతలను చవిచూసారు,అంబేద్కర్ విగ్రహాలలో ముమ్మాటికీ లేడుఅంబేద్కర్ ఆకలి

కడుపుల్లో ఉన్నాడు,నిరుపేదల గుండెల్లో,నిరుద్యోగుల ఆశయ సాధనలో,చీకటి గడపల్లో,బక్క చిక్కిన బతుకుల ఉక్కు పిడికిలిలో,వెనకడు గేయని ప్రతి వ్యక్తి లో ఉన్నాడు,సమస్యలకు



బాధలకు తలవంచని ప్రతి ఒక్కడి లో ఉన్నాడు,మన దేశ చరిత్ర ముగిసే చివరిపేజీ,చివరి అక్షరం వరకూ అంబేద్కర్ ఉంటారు,భారత రాజ్యాంగంలో వారు సూచించిన మార్గనిర్దేశం వల్లనే ఈ దినాలలో మనం అసమానతలు లేని పరిపాలనను కొనసాగిస్తున్నాము. ఇంతటి ఈ మహనీయుని నేడు స్మరించుకోవడం మన అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ పాణి ఆర్ ఐ లు రాజు,రాజారావు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ పాత్ర ప్రధానమైనది

### –అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### –ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

నాగర్కర్నూల్, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):
భారత రాజ్యాంగ రూపకల్పనలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పాత్ర ప్రధానమైనదని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.సోమవారం బిజినపల్లి మండల కేంద్రంలోని



చౌరస్తాలో,తిమ్మాజిపేట మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ స్వేచ్ఛ సమానత్వం కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన మహానీయుడని భారత రాజ్యాంగ రూపకల్పనలో ప్రముఖ పాత్ర పోషించిన సమరయోధుడని,రాజ్యాంగ స్వరూప కల్పన మరియు సమగ్ర భారత దేశ రూపకల్పనలో కీలకపాత్ర

పోషించిన వ్యక్తి బిఆర్.అంబేద్కర్ అని కొనియాడారు.ఆకలితో అలమటించే కడుపుల లో,నిరుపేదల గుండెల్లో,నిరుద్యోగుల ఆశయ సాధనలో,చీకటి గడపల్లో,బక్క చిక్కిన బతుకుల ఉక్కు పిడికిళ్లలో,తన ఆశయ సాధన కోసం పోరాడుతు వెనకడుగు వేయని ప్రతి ఒక్కరిలో



చిరస్థాయిగా ఉంటాడని అన్నారు.మన దేశ చరిత్ర ముగిసే చివరి పేజీ చివరి అక్షరం వరకు డాక్టర్. అంబేద్కర్ ఉంటాడని,భారత రాజ్యాంగంలో అంబేద్కర్ సూచించిన మార్గనిర్దేశం వల్లనే ఈరోజు మనం అసమానతలు లేని పాలనను కొనసాగిస్తున్నామని అన్నారు.మనం అంతటి మహనీయుడిని నేడు స్మరించుకోవడం మన అదృష్టమని అన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు,బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు,మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవభారత నిర్మాణంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైనది: జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్

గద్వాల ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి):
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.సోమవారం గద్వాల్



కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ, జయంతి సందర్భంగా విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూల మాల వేసి,నివాళులు అర్పించారు.అనంతరం సభను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,నవభారత నిర్మాణంలో డా.బి.ఆర్.అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైందన్నారు. సమాజంలో అంటరానితనం, బానిసత్వం,అస్పృశ్యతల నిర్మూలనకు, వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసి,అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్కే దక్కుతుందని

అన్నారు.అందరూ సమానంగా,ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు,రిజర్వేషన్లు, అన్ని వెనుకబడిన వర్గాలకు సమానత్వం రావడానికి ముఖ్య కారణం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పోరాటమే అని కలెక్టర్ అన్నారు.విద్యను వ్యక్తిగత అభివృద్ధి,సమాజ మార్పు,సమానత్వం సాధించడంలో కీలకమైన సాధనమని విశ్వసించి,వారి ఇచ్చిన విద్య ప్రాముఖ్యతను



మనం కూడా అనుసరించి,సమాజంలో అభివృద్ధి సాధించడంలో భాగస్వామ్యం కావాలని అన్నారు.అనంతరం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని,అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు చేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఏఓ నరేందర్,జిల్లా బి. సి.సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు, ఎస్సీ సంక్షేమ అధికారి సరోజ,జిల్లా అధికారులు,కుల సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు,కలెక్టరేట్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడవుతాడు

### –ఇదే అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతం –ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 14ప్రజా జ్యోతి:
ఆశయలాలను ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడవుతాడని



ఇదే అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతమని ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ, జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో డాక్టర్.బి.ఆర్. ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదని సమానత్వం మరియు న్యాయం ఆధారంగా సమ సమాజాన్ని సృష్టించడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన దార్శనికుడని కులం,మతం,లింగంతో

సంబంధం లేకుండా చట్టం ప్రతి పౌరుడినికి సమానంగా చూడాలని ఆయన విశ్వసించారని ఆయన పోరాడిన సాధించిన హక్కులను మనం గౌరవించి సమ్మిళిత దేశాన్ని నిర్మించడానికి దోహదపడాలని అన్నారు.ఆయన బోధనలను అనుసరించి అందరికీ మెరుగైన భవిష్యత్తు కోసం మనమందరం కృషి చేద్దామని చరిత్రలో అత్యంత విద్యావంతులైన నాయకులలో అంబేద్కర్ ఒకడిగా ఎదగడానికి అనేక పోరాటాలను అధిగమించారని,ఈ రోజు ఆయన జయంతి సందర్భంగా విద్యకు విలువ ఇస్తామని మరియు దానిని మనల్ని మనం మాత్రమే కాకుండా మొత్తం సమాజాన్ని ఉద్ధరించడానికి ఉపయోగిస్తామని ప్రతిజ్ఞ చేద్దామని,జ్ఞానోదయం మరియు పురోగతి గురించి బాబాసాహెబ్ మార్గాన్ని అనుసరించి జ్ఞానం కోసం కృషి చేద్దామని అన్నారు.అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం అంటే బాబాసాహెబ్ చేసిన కృషిని గుర్తుంచుకోవడం మాత్రమే కాదుబీ మన దైనందిన జీవితంలో ఆయన విలువలను అమలు చేయడం.ఇతరులను గౌరవించడం, అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడటం,విద్యకు విలువ ఇవ్వడం,ఐక్యతను ప్రోత్సహించడం ఇవే ఆయన నిలబెట్టిన సూత్రాలని అన్నారు.మనం ప్రతిరోజూ ఈ ఆదర్శాలను ఆచరించడం ద్వారా ఆయన వారసత్వాన్ని గౌరవించవచ్చని అన్నారు. బాధ్యతాయుతమైన పౌరులుగా,సమానత్వం, పురోగతి దృక్పథాన్ని ప్రతిబింబించే సమాజాన్ని సృష్టించడానికి కృషి చేద్దామన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు గారు,మాజీ కౌన్సిలర్ లు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాధా కృష్ణ భవన్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి

నాగర్ కర్నూల్,(టౌన్) ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం "రాధాకృష్ణ ఖవన్" లో సోమవారం బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ ప్రపంచ మేధావి,భారతరత్న,ఆర్థిక సామాజిక తత్వవేత్త, భారతదేశానికి దశ దిశ చూపించిన మార్గదర్శి అణగారిన కులం నుంచి ప్రపంచ స్థాయికి ఎదిగిన మహనీయుడని,సామాజిక సంస్కర్తగా,భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడిగా, భారతదేశపు తొలి న్యాయశాఖ మంత్రిగా అంబేద్కర్ పోషించిన పాత్ర మన జాతి నిర్మాణంలో ఎంతో కీలకమైనదని అన్నారు. సామాజిక




అసమానతలను రూపుమాపడానికి కృషి చేసిన జాతీయ నేత అంబేద్కర్ విలువలను అందించి దేశ సమస్యలకు రాజ్యాంగ పరంగా చట్టబద్ధంగా పరిష్కారం చూపిన గొప్ప వ్యక్తిఅని ప్రతి పౌరుడు జాతి నిర్మాణంలో భాగం అయ్యేలా కృషి చేసేందుకు అడుగు వేయించడం లో ఆయన స్ఫూర్తి,ప్రేరణ ఎంతో ఉపయోగపడతాయి,ఆయన నేతృత్వంలో రచింపబడిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద ముద్రిత రాజ్యాంగముగా కొనసాగుతూ,ప్రపంచ చిత్రపటంలో భారత ప్రజాస్వామ్యాన్ని అన్నివేళలా ఉన్నతంగా నిలబెట్టే విధంగా నడిపిస్తుందని కొనియాడారు. ఈ దేశ ప్రజలు ఆయన రచించిన రాజ్యాంగం నీడలో తరతరాలుగా సురక్షితంగా మనగలిగే విధంగా రాజ్యాంగాన్ని నిర్మించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీధర్,మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,కార్యదర్శి యుగంధర్ రెడ్డి,వేణుగోపాల్, సంజీవగౌడ్,పాండు,పోల శ్రీనివాసులు, పాండు రంగయ్య, బాలస్వామి రావు, శ్రీనివాస్ రెడ్డి,పాపిరెడ్డి,రాములు,వెంకట రాజా తదితరులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## అంబేద్కర్ జయంతి ఘనంగా జరిపిన గోపాల్ దిన్నె గ్రామస్తులు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్14: అల్లంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం గోపాల్ దిన్నె గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి ఘనంగా జరపడం జరిగింది, అనంతరం ఒకరికొకరు స్వీట్లు పంచుకోవడం జరిగింది అంబేద్కర్ యువ నాయకులు మాట్లాడుతూ..భారత్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్






బి.ఆర్ అంబేద్కర్ ఈ భూమ్మీద జన్మించడం ఆయన అనేకుల ద్వారా అవమానం పొందడం అవమానానికి దిట్టుగా పట్టుదలతో చదివి 59 ఉపకులాల అన్నగారిన వర్గాల కొరకై ఉన్నతమైన చదువులు చదవడంతో భారత రాజ్యాంగ నిర్మాత గ్రంథ కర్త చరిత్ర ను సృష్టించి తిరగరాసిన ఏకైక వ్యక్తుడు జ్ఞాన యోధుడు ఎవరు అంటే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాత్రమే దక్కిందని చెప్పగలం మరియు ఈ భూమి మీద మనమంతా స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే అది డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలనే అని మాట్లాడడం జరిగింది నేడు ఈ విధంగా అందరం కలిసి అంబేద్కర్ 134వ జయంతి చేసుకోవడం మన అందరికీ సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అంబేద్కర్ యూత్,సులోమాన్, రాజు,కళ్యాణ్,సతీష్, పవన్,సందీప్,షాలేం, ప్రవీణ్,నవీన్,వెంకటేష్, పేతురు,జాపన్య, దయాకర్,హ్వెల్,గ్రామ పెద్దలు రాముడు,జీవరత్నం, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గ్రామ మాజీ సర్పంచ్ రాధాకృష్ణ రెడ్డీ,సాల్వ్ రెడ్డీ,అనంత్ రెడ్డి,బిమేశ్వ ర్ రెడ్డీ,భాస్కర్ రెడ్డి,డీకే. రాముడు, యూగెందర్,బి, రాముడు,తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్,భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి): నారాయణపేట





జిల్లా మఖ్తల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో విశ్వహిందూ పరిషత్, భజరంగ దళ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పూజా కార్యక్రమం నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించి ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా గౌరవ సలహా సభ్యులు వి. భీమ్ రెడ్డి, ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షులు వాకిటి భీమన్న, పట్టణ కార్యదర్శి మల్లికార్జునరావు, భజరంగ్ దళ్ జిల్లా సహ సంయోజక్ పసుపుల భీమేష్, మండల సంయోజక్ రామాంజనేయులు, పరశురాం, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 15 న బహిరంగ వేలం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 15 న ఉదయం 10 గంటలకు కొబ్బరికాయలు అమ్ముకునేందుకు,తలనీలాలు సమకూర్చుకునేందుకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గలవారు కొబ్బరికాయలకు రూ.25 వేలు,తలనీలాలకు రూ.50 వేలు నగదు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని పేర్కొన్నారు.వేలంపాటలో అధిక మొత్తంలో పాట పాడిన వారికి ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి 2026 మార్చి 31 వరకు హక్కులు కల్పించనున్నట్లు తెలిపారు.పూర్తి వివరాలకు దేవాలయంలో సంప్రదించాలని ఈవో కోరారు.

## వెంపటి గ్రామం ఓ మంచి నాయకుడిని కోల్పోయింది

### విక్రమ్ రెడ్డి మృతి గ్రామానికి తీరని లోటు
### ఘనంగా విక్రం రెడ్డి దశదినకర్మ
### హాజరైన వివిధ పార్టీ ముఖ్యులు

తుంగతుర్తి, ఏప్రిల్ 14,(ప్రజా జ్యోతి): గాయం విక్రం రెడ్డి మరణంతో వెంపటి గ్రామం ఆత్మీయుడిని, మంచి నాయకున్ని కోల్పోయిందని, గ్రామానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని వివిధ పార్టీల నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన





వెంపటి గ్రామ మాజీ సర్పంచ్, తిరుమలగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దాయం విక్రమ్ రెడ్డి దశదిన కార్యక్రమం సోమవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీలకు చెందిన నాయకులు హాజరై విక్రమ్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సంతాప సభలో వారు మాట్లాడుతూ... గత 40 ఏండ్లుగా విక్రమ్ రెడ్డి తన గ్రామానికి ఎనలేని సేవలు అందించారని పేర్కొన్నారు. ఆయన వివిధ పార్టీల కొనసాగినప్పటికీ ఆయా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ఇటు పార్టీ శ్రేణులు అటు ప్రజల గుండెల్లో ముద్ర వేసుకున్నారు. విక్రమ్ రెడ్డి నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ సమస్యల పరిష్కారంతోపాటు గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు. విక్రమ్ రెడ్డి మృతి గ్రామానికి తీరని లోటని అన్నారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన చేసిన సేవలు ఎల్లప్పుడూ మన మనస్సుల్లో, ఈ ప్రజల గుండెల్లో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన రాష్ట్ర జిల్లా మండల నాయకులు వెంపటి గ్రామ ప్రజలు, విక్రమ్ రెడ్డి అభిమానులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## వేసవిలో దాహార్తిని తీర్చడం అభినందనీయం

కోదాడ టౌన్ ,ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి): మండు వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం పుణ్యకార్యమని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు గరిణె ఉమామహేశ్వరి, శ్రీధర్ పట్టణ




ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ లు పేర్కొన్నారు. సోమవారం ఉమా శ్రీధర్ ల 30వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక రంగా థియేటర్ చౌరస్తాలో స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం వద్ద మండుటెండలో వెళ్లే బాటసారులకు మజ్జిగ పంపిణీ చేసి మాట్లాడారు. వేసవిలో పాదచారులు, వాహనదారుల దాహార్తిని తీర్చేందుకు స్వర్ణ భారతి ట్రస్ట్ చేస్తున్న కార్యక్రమం పుణ్యకార్యమని అభినందించారు. ఈ కార్యక్రమం లో స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రాజశేఖర్, ఉపాధ్యక్షులు యాదా సుధాకర్,పత్తి నరేందర్, ట్రస్ట్ గౌరవ సలహాదారులు పందిరి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ పాండు , డోనర్ సభ్యులు డోగుపర్తి హైమ శ్రీనివాస్, గుడుగుంట్ల సాయి, కాళంగి వెంకటేశ్వర్లు, మహంకాలి సత్యనారాయణ, హుస్సేనరావు, బండారు శ్రీనివాసరావు, బేలిదే భరత్ , ఇమ్మడి అనంత చక్రవర్తి, డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర, ఓరుగంటి స్వాతి, చిల్లంచర్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదైన నడిగూడెం చిన్నారి



నడిగూడెం, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి: నడిగూడెం గ్రామ పూజారి వారణాసి మురళీ మోహన శర్మ మనవరాలు లక్ష్మీనారాయణ, స్రవంతిల కుమార్తె అవిజ్ఞ అరుదైన రికార్డు సాధించారు. రవీంద్రభారతిలో ఈ నెల 12న నిర్వహించిన అన్నమాచార్య కీర్తనల ప్రదర్శనలో 108 పాటలను 18 నిమిషాల్లో ప్రదర్శించిన పోటీల్లో పాల్గొని వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం పొందారు. అరుదైన రికార్డు సాధించిన చిన్నారి అవిజ్ఞ ను పలువురు అభినందించారు. తన ప్రదర్శన గాను సర్టిఫికెట్ మెమొంటోను నిర్వాహకులు నుంచి అందుకున్నారు. గతంలో రవీంద్రభారతిలో అన్నమాచార్య జయంతి ఇతర కార్యక్రమాల్లో అవిఘ్న పాల్గొని తన ప్రదర్శనలు ఇచ్చారు. ప్రస్తుతం మూడవ తరగతి చదువుతున్న అవిజ్ఞ తన ప్రదర్శనతో ఆకట్టుకుంటుంది.

# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

నల్గొండ ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి ప్రతినిధి): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సమాజంలో ప్రతి ఒక్కరూ హక్కులు, బాధ్యతలను,



పదవులను పొందగలుగుతున్నారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి ని పురస్కరించుకొని సోమవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం డిఈఓ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా ఉంటూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించిన ఆర్టికల్స్ వల్లనే తాను ఐఏఎస్ కాగలిగానని, అదేవిధంగా భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ కావాలనుకునే విద్యార్థులకు ఆయన రాజ్యాంగమే స్ఫూర్తి అని అన్నారు. సమాన విద్య, సమానత్వ హక్కులు, ప్రాథమిక హక్కులన్నీ అంబేద్కర్ రాజ్యాంగంలో రాసినవే అని తెలిపారు. దేశంలో ప్రపంచంలో ఎటువైపు చూసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్కు కనిపిస్తుందన్నారు. ఎలాంటి పక్షపాతం లేకుండా డ్రాఫ్టింగ్ కమిటీని రూపొందించడమే కాకుండా, ప్రాథమిక హక్కులు, సూత్రాలను రాజ్యాంగంలో ఏర్పాటు చేసి భారత రాజ్యాంగాన్ని 1950, జనవరి 26 నుండి పూర్ణ రూపుకు తీసుకువచ్చారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి పోర్టల్ ను ఈరోజు నుండే అమలులోకి తీసుకురానుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు ఈ రోజే భూభారతి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని, ఈరోజు చరిత్రలో నిలిచిపోయే రోజని అన్నారు. మూఢనమ్మకాలను పక్కనపెట్టి, ప్రతి మాటకు శాస్త్రీయత ఉండే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని, దాని ప్రకారమే మనందరం ముందుకెళ్తున్నామని అన్నారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధన కృషి చేయాలన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ చదువును ఆయుధంగా తీసుకొని సామాజిక మార్పును తీసుకొచ్చిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఇతర దేశాలకు వెళ్లి చదువుకొని విజ్ఞానాన్ని సంపాదించి మన దేశ



పరిస్థితులను అధిగమించి ఎలా ముందుకు వెళ్లాలో కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆనాడే రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం తో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం, ఆయన విలువల ఆధారంగానే మనం ముందుకు వెళ్తున్నామని అన్నారు. శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం హక్కులు, చట్టాలను రూపొందించి భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని అన్నారు. నిమ్న కులం లో పుట్టి ఎన్నో అవమానాలకు గురై, చదువు నేర్చుకుని ప్రపంచ మేధావిగా నిలబడ్డారన్నారు. ప్రపంచంలోనే అనేక రాజ్యాంగాలను చదివి దేశ రాజ్యాంగాన్ని రచించారని, ఎస్సీ, ఎస్టీ ,బీసీ హక్కులను రూపొందించడం కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అలాంటి ప్రపంచ మేధావి మన దేశంలో పుట్టడం అందరికీ గర్వకారణమని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా సమానత్వం కోసం ప్రజాతంత్ర శక్తులందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అని పిలుపునిచ్చారు. మరో శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేశారని, ప్రపంచ మేధావులలో ఆయన ఒకరని, ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రమేష్, ఇన్చార్జి సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, జెడ్పిసిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, బీసీ సంఘ నాయకులు చక్రహరి రామరాజు, ఇతర నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ,వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

# ప్రజలందరి దేవుడు అంబేద్కర్

### అంబేద్కర్ కృషితోనే ప్రజలందరికీ రాజ్యాధికారం దక్కింది
### రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ నాయకత్వం లో పోరాడాలి
### కోదాడ ఎమ్మెల్యే పద్మావతి
### మాదిగ సంఘాల ఐక్యవేదిక కోదాడ ఆధ్వర్యంలో ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి

కోదాడ టౌన్ ,ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి): దేశ ప్రజలందరికీ రాజ్యాధికారం హక్కు కల్పించిన దేవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు.



సోమవారం కోదాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మాదిగ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ఆమె అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కులాలు ,మతాలు, వర్గాలకు అతీతంగా రాజ్యాంగ ఫలాలు దేశ ప్రజలందరికీ అందేలా రాజ్యాంగం రచించిన మహానేత అంబేద్కర్ అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం ఆధారంగానే పరిపాలన జరిగిందని ఇటీవల అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ కేంద్రంలో పరిపాలన కొనసాగుతుందని తమ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో ఎదుర్కొంటామన్నారు. అంబేద్కర్ అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ మంచి రాజ్యాంగం రాశారని ఆ రాజ్యాంగాన్ని పాటిస్తేనే ఆయనకు ఘనమైన నివాళులు అందుతాయి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు దామోదర్ రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క ఎస్సీ వర్గీకరణ బిల్లు, బీసీ కుల గణన లకు కృషి చేశారని వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమానికి పార్టీలకతీతంగా ముందుకు వచ్చి కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. కోదాడ అంబేద్కర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్ కు నిధులు మంజూరు చేయాలని దళిత ఐక్యవేదిక నాయకులు కోరగా అంచనాలు వేయించి సిద్ధం చేస్తే వెంటనే మంజూరు చేస్తానన్నారు. మున్సిపాలిటీలో తొలగించిన కామాటీలను తిరిగి తీసుకునేందుకు



రాష్ట్ర సచివాలయంలో అధికారులతో మాట్లాడుతున్నారని త్వరలో తీసుకునేందుకు కృషి చేస్తానన్నారు. కోదాడలో బస్టాండ్ నిర్మాణానికి చిలుకూరులో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఆకుపాములలో స్కిల్ సెంటర్ ఏర్పాటుకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయడంతో పాటు కోదాడలో అండర్ డ్రైనేజీ సిస్టం నిర్మాణానికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి 450 కోట్లు మంజూరు చేయించారని వెల్లడించారు. ఈ సందర్భంగా దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. సభాధ్యక్షులు చింత బాబు మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, కంభంపాటి శ్రీను, గంధం యాదగిరి, కత్తి వెంకటేశ్వర్లు, చీమ శ్రీను, గంధం పాండు, పంది తిరపయ్య, గంధం బంగారు, నెమ్మది సురేష్, పిడమర్తి బాబురావు, ఎర్రుల చిన్ని, పారా సీతయ్య,వంటిపులి వెంకటేష్ కుడుముల లక్ష్మీనారాయణ, గాలి శ్రీనివాస్ నాయుడు, పైడిమరి సత్తిబాబు, ఓరుగంటి ప్రభాకర్, వంగవీటి శ్రీనివాస్,యలమర్తి రాము, కర్ల విజయరావు , ఏపూరి సత్యరాజు, సోమపంగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సమ సమాజ నిర్మాణ దార్శనికుడు డాక్టర్ అంబేద్కర్

### ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి, ఏప్రిల్ 14, (ప్రజా జ్యోతి): వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాల పోరాడిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో భారతరత్న డాక్టర్





అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ పోరాటమంత బహుజనుల రాజ్యాధికారం కోసం సాగిందని అన్నారు. బహుజనులకు రాజ్యాధికారమే కాకుండా సంపదను సమత ను సమ సమాజ నిర్మాణాన్ని కలిగించాలని బలంగా నమ్మే వ్యక్తి అని అన్నారు. బహుజనులు బానిసలుగా బతుకుద్దని పాలకులుగా బతకాలని చెప్పిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. అంబేద్కర్ త్యాగ జీవితమే మనకు దిక్సూచి అని అన్నారు. ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తుల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒకరు అని అన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం వలన నేను ఎమ్మెల్యేగా ఉన్నానని ప్రతి ఒక్కరూ ఆయన వ్రాసిన రాజ్యాంగం ద్వారా లబ్ధి పొందాలని అన్నారు. అంటరానితనం వివక్షలపై అలుపెరగని పోరాటం చేసి బహుజనులకు రాజ్యాధికారం దక్కే విధంగా రాజ్యాంగం రచించిన మహానుభావుడు అని కొనియాడారు. రాజ్యాంగాన్ని రచించి దేశానికి అద్భుతమైన మార్గం నిర్దేశించిన అంబేద్కర్ను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు భారత రాజ్యాంగ రూపకల్పనలో లౌకిక సామ్యవాద ప్రజాస్వామ్య భావాలను వ్యక్తీకరించాడని అన్నారు. అంబేద్కర్ వల్లనే తెలంగాణ రాష్ట్రం సహకారమైందన్నారు. మానవీయతకు నిలువెత్తు నిదర్శనం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ కలలుగన్న ఆశయాలను సహకారం చేస్తూ వారి ఆశయాల వైపు యువత అడుగులు వేయాలన్నారు. దేశ భవిష్యత్తుకు దశ దిశ చూపిన మార్గదర్శి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లిపాక సాయిబాబా, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నారాయణదాసు, నాగరాజు కత్తుల నరేష్,అంబేద్కర్ యూత్ క్లబ్ అధ్యక్షులు కొండగడుపుల ప్రశాంత్,దేవాలయ కమిటీ చైర్మన్ అనగందుల సంజీవ, జై భీమ్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్,కాంగ్రెస్ జిల్లా నాయకులు దాసరి శీను, కొండ రాజు ,పెదబోయిన అజయ్ కుమార్, కాసర్ల గణేష్, సృజన్ కుమార్, కలకోట్ల మల్లేష్, మంగళపల్లి నాగరాజు,బొంకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి: డాక్టర్ బిఆర్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను యాదగిరిగుట్ట కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్



అధ్యక్షుడు సూదగాని శ్రీహరి వారి చిత్రం పటానికీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గుడ్ల స్వామి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు.ఆయ ఆశయాలను అమలు చేసేందుకు నేటి యువత కృషి చేయాలని కోరారు, అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీహరి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ కమిటీ చైర్మన్ గా, నిమ్నన కులాలైన ఎస్సీ, ఎస్టీలకు సముచిత న్యాయం రాజ్యాంగంలో కల్పించి, వారికి ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించిన త్యాగమూర్తి, ప్రపంచ మేధావి అని ఘనంగా కీర్తించారు ,అనంతరం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పెంట రమేష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతనే కాకుండా భారత దేశంలో అంటారని తనం నిర్మూలన కోసం రాజ్యాంగంలో ఎస్సీ ,ఎస్టీ కులాలను ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించి,వారి అభివృద్ధికి కృషి చేశారన్నారు. భారత దేశంలో భవిష్యత్తు లో గ్రామ,గ్రామానికి అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయాడం కాదు, అంబేద్కర్ కు దేవాలయాలు ఎర్పాటు చేయాలని ప్రజలను కోరారు. అదేవిధంగా ఓబిసి ల కోసం బిందేశ్వర్ ప్రసాద్ మండల్ అనే గొప్ప మేధావి భారతదేశంలో పర్యటించి 3749 బిసి కులాలను కలిసి వారి సమస్యలు తెలుసుకొని బిసి కులాలకు రిజర్వేషన్ కల్పించాలని 40 సిఫార్సులను , అమలు చేయాలని అప్పటి ప్రధాన మంత్రి వి.పి.సింగ్ కోరగా.అందులో ఒక సిఫార్సు మాత్రమే, విద్య, ఉద్యోగాలలో 27శాతం ఓబిసి ల కు రిజర్వేషన్ అమలు చేస్తూ ఉత్తర్వులు జారీచేశారాని అన్న రు. ఓబిసి ల ఆరాధ్య దైవం అయిన బిందేశ్వర్ ప్రసాద్ మండల్ జయంతి ని ప్రభుత్వం అధికారికంగా గుర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఐరేణి కృష్ణ, కోశాధికారి దండబోయిన గణేష యాదవ్, స్పోర్ట్స్ , కల్చరల్ బి.రేణుక, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు శారసి సంతోష , బొందుగుల నవీత , కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబా షాహెబ్ అంబేద్కర్ 134 వ జన్మదిన వేడుకలు

### అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం

నడిగూడెం ,ఏప్రిల్ 14 ,ప్రజా జ్యోతి: బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డా "బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు తెల్లబల్లి గ్రామం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆయా పార్టీ నాయకులు పాల్గొన్నారు.
తదనంతరం వారు మాట్లాడుతూ అలుపెరుగని దీరుడు వెనకబడిన వర్గాలకై అణగారిన జీవితాలు రూపు మార్చడానికి బడుగు బలహీన జాతులకోసం ఎనలేని సేవ చేశారని మనకు రాజ్యాంగం రాశారని ఆయన ఆశయాలు నేటి యువత ఆచరించాలి అని ఈ సందర్భంగా మాట్లాడారు. అంబేద్కర్ యూత్ సభ్యులు కోదాడ లో ఉన్నటువంటి అనాధ ఆశ్రమం లో కేక్ కట్ చేసి వారి అంబేద్కర్ జన్మదిన వేడుకలు, తదనంతరం అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో యూత్ సభ్యులు, మధు, గోపి, దాస్, ఉపేందర్, రమేష్, రాహుల్, తరుణ్, పున్నయ్య,వంశీ, అజయ్, వెంకటేష్, అఖిల్, కిషోర్, సంతోష్, కార్తిక్,రాకేష్, నవీన్, మనోజ్,లు పాల్గొన్నారు.



## లింగాపూర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 14:
కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగాపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద 134వ జయంతిని పురస్కరించుకుని 11వ వార్డ్ కౌన్సిలర్ శ్రీను, 9వ వార్డు



కౌన్సిలర్ పడిగే సుగుణ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప మేధావి అని కొనియాడారు. నేటి యువత వారి బాటలో నడవాలని, గ్రామ ప్రజల అందరి ముందు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షులు రాములు, తదితరులు పాల్గొన్నారు.

## దేవునిపల్లి పోలీస్ స్టేషన్ లో అంబేద్కర్ జయంతి

కామారెడ్డి రూరల్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 14
కామారెడ్డి డివిజన్ లోని దేవునిపల్లి పిఎస్ లో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా




నిర్వహించారు. ఈ మహనీయుని అడుగుజాడలో ఆదర్శ మార్గంలో పయనిస్తూ, ఉన్నత శిఖరం అందుకోవాలని ఎస్ఐ. రాజు అన్నారు. కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు చర్యలు

కామారెడ్డి రూరల్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 14
నీటి ఎద్దడి నివారణకు కామారెడ్డి ఎమ్మెల్యే ప్రత్యేక చర్యలు తీసుకున్నారని జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి అన్నారు. కామారెడ్డి మండలం లింగాపూర్



గ్రామంలో నీటి సమస్య ఉండగా ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. తక్షణమే బోరు పంపించగా పాఠశాల వద్ద తవ్వకాలు ప్రారంభించగా పుష్కలంగా నీరు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 14
రంగంపేట గ్రామంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రశాంత్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారతరత్న



అణగారిన జీవితాల్లో వెలుగు నింపిన తనకు జరిగిన అవమానాలే తన అక్షర ఆయుధాలుగా మలచి నిరంతరం అలుపెరగని పోరాటం చేసిన డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా గ్రామ ప్రజలు రాములు శివరాజు రమేష్ సాయిలు ఖలీల్ సిద్దు మధులత ప్రవళిక మమత తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134 జయంతి వేడుకలు

ఎల్లారెడ్డి ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)
భారత రాజ్యాంగ సృష్టి కర్త భారత రత్న బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని



బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అది మూలం సతీష్ కుమార్ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలకు సమ న్యాయం జరిగే విధంగా రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఇలాంటి వ్యక్తి జయంతి వేడుకలు మా బిఆర్ఎస్ పార్టీ ఆధ్యర్యంలో నిర్వహించడం చాలా సంతోషం గా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సొసైటీ అధ్యక్షులు నర్సింలు, ఎరుకల సాయిలు, నాగం సురేందర్, అరవింద్ గౌడ్, రవి,శ్రవణ్, నారాయణ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

ఎల్లారెడ్డి ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):
అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు అన్నారు. సోమవారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్134 జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయినా మాట్లాడుతూ..సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ ఎంతో కృషి చేశాడన్నారు. రాజ్యాంగ రచనలో కీలకపాత్ర పోషించారని, ఆయన కృషి కారణంగానే ప్రపంచంలో భారతదేశం బలమైన ప్రజాస్వామ్యం దేశంగా ఆవిర్భవించిందని అన్నారు.న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా పేరొందారన్నారు. అంటరాని కులాలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలపడితేనే వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వాధించిన మహనీయుడు అంబేద్కర్ అని తెలిపారు. దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఉండాలని భావించిన తొలి వ్యక్తి అంబేద్కరన్నారు. అంబేద్కర్ ముందు చూపు వల్లే నేడు అణగారిన వర్గాలు గౌరవ ప్రదమైన జీవనం సాగిస్తున్నాయన్నారు. అంబేద్కర్ జీవితం ఉద్యమాలకు, సాంఘిక సంస్కరణలకు ఊపిరిపోసిందన్నారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నీలం చిన్న



రాజులు, జిల్లా జనరల్ సెక్రెటరీ రవీందర్రావు, బిజెపి రాష్ట్ర నాయకులు బాణాల లక్ష్మారెడ్డి, పైడి ఎల్లారెడ్డి, హైమ రెడ్డి, ఎల్లారెడ్డి బిజెపి మండల అధ్యక్షులు నర్సింలు, పట్టణ అధ్యక్షులు రాజేష్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 135 యూనిట్ల రక్తసేకరణ

-రక్తదానానికి యువత ముందుకు రావడం అభినందనీయం
-జిల్లా అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి, ఏప్రిల్ 14:
కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ



నిర్మాత అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో మొట్టమొదటిసారిగా రాష్ట్ర చరిత్రలో అంబేద్కర్ జయంతి సందర్భంగా 135 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఆదర్శంగా నిలవడం జరిగింది. అని కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్ తెలియజేశారు. రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేసి అభినందించడం జరిగింది.రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మానవతా దృక్పథంతో రక్తదానానికి ముందుకు వచ్చిన రక్త దాతలకు,ఈ శిబిరం విజయవంతం చేయడానికి సహకరించిన డాక్టర్ బాలు,జమీల్ హైమాద్,శివాజీ లకు తలసేమియా పురస్కారాలను అందజేసి సన్మానించడం జరిగింది. ఈ శిబిరంలో పాల్గొని రక్తదాతలను అభినందించడమే కాకుండా రక్తదానం చేసిన ఎంఈఓ రామస్వామి,ఎస్సై వెంకటేశ్వర్లు ఎల్లారెడ్డి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నిజాం,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కపిల్ రెడ్డి లను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ లు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే ఒక మండలంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా 135 యూనిట్ల రక్తాన్ని ఇప్పటివరకు ఎక్కడ సేకరించడం జరగలేదని అలాంటి గొప్ప సేవా కార్యక్రమానికి ముందుకు వచ్చి రక్తదానం చేసిన వారందరికీ,జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన అంబేద్కర్ యువజన సంఘాల ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరానికి జ్యూస్ బాటిల్లను అందజేసిన వాటర్



బాటిల్ లను అందజేసిన ముస్త్యాల రమేష్ సార్ మరియు ఐవిఎఫ్ కల్చరల్ విభాగం డివిజన్ చైర్మన్ వందనపు శైలేందర్,ఏంఎన్సి డిప్యూటీ మేనేజర్ చింతల సరిత కు ప్రత్యేక కృతజ్ఞతలు నిర్వాహకులు తెలియజేశారు.
తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నాలుగు వేల యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించడం జరిగిందని, భారతదేశంలోనే తలసేమియా చిన్నారులకు అత్యధిక యూనిట్ల రక్తాన్ని సేకరించిన ఘనత కూడా కామారెడ్డి జిల్లాకి దక్కిందని దీనికి గాను ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో కూడా చోటు తగ్గించుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేదప్రకాష్,అద్యక్షులు జమీల్,ఉపాధ్యక్షులు వెంకటరమణ,ఎర్రం చంద్రశేఖర్, ఎస్సీ సెల్ ఎల్లారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు గైని శివాజీ,మాజీ సర్పంచ్ సంజీవులు,మాజీ ఏఎంసీ చైర్మన్ శ్యామ్ రావు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య,ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు అధ్యక్షులు కొంగల వెంకటి,వ్యవసాయ మార్కెట్ కమిటీ మండల చైర్మన్ నల్లవెల్లి కపిల్ రెడ్డి,సేవాదళ్ సంఘ జిల్లా అధ్యక్షుడు లింగాగౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి,యూత్ సభ్యులు చిరంజీవి, మహిపాల్,సంతోష్,సంజీవులు, సురేష్,రవి,టిఎన్ జీవో జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్ రెడ్డి,టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు లింగం,డిటిఎఫ్ అధ్యక్షులు ప్రభాకర్,కార్యదర్శి దేవ్లా జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ మండలాల అంబేద్కర్ సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

## తిమ్మాపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం భూమి పూజ

ఎల్లారెడ్డి ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సోమవారం ఎల్లారెడ్డి అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. అనంతరం అంబేద్కర్ 134 జయంతి వేడుకలను అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ ఎంతో కృషి చేశాడు అన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాలై ఎస్సీ ఎస్టీ బీసీ మహిళల అభివృద్ధికి బంగారు బాటలని అని తెలిపారు. రాజ్యాంగ రచనలో కీలక పాత్ర పోషించారని ఆయన కృషి కారణంగానే ప్రపంచంలో భారతదేశం బలమైన ప్రజాస్వామ్య దేశంగా ఆవిర్భవించిందని అన్నారు. న్యాయవాదిగా ఆర్థిక శాస్త్రవేత్తగా రాజకీయ నేతగా సంఘ సంస్కర్తగా పేరు ఉందన్నారు. అంటరాని కులాలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా బలపడితేనే వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వాదించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఉండాలని భావించిన తొలి వ్యక్తి అంబేద్కర్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు బిట్లు సురేందర్, అమృత్, బబ్లు, రత్నయ్య,



మహేందర్, సాయిలు, సాయిబాబా, విజయ్ కుమార్, భాస్కర్, నవీన్, రజనీకాంత్, శాంతయ్య, రాములు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 14:
కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని. డా. బిఆర్ అంబేద్కర్



విగ్రహానికి నివాళులర్పించిన,అదనపు కలెక్టర్ చందర్ నాయక్. జిల్లా గ్రంథాలయ శాఖ చంద్రకాంత్ రెడ్డి. భారత రత్న బాబా సాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తుందని, ఎస్సీ వర్గీకరణతో మూడు దశాబ్దాల పోరాట ఆకాంక్షలు నెరవేర్చడమేనని అదనపు కలెక్టర్ చందర్ నాయక్ అన్నారు. సోమవారం డా. బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా కామారెడ్డి మున్సిపల్ పరిధి కేంద్రంలోని జిల్లా,అదనపు కలెక్టర్ చందర్ నాయక్ జిల్లా గ్రంథాలయ శాఖ చంద్రకాంత్ రెడ్డి తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు



చేసిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలతో అలంకరించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయల సాధనకు కృషి చేసి, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలన్నారు. అందరికీ న్యాయం జరిగేలా అంబేద్కర్ ఆలోచనల స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే నేడు తాము రిజర్వేషన్ ఫలాలు పదవులను అనుభవిస్తున్నామని చెప్పారు. ఆయన చూపిన మార్గంలో మనమంతా ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిని రజిత, ఈ.డి ఎస్ సి కార్పొరేషన్ దయానంద్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, బహుజన సంఘ నాయకులు కొత్తపల్లి మల్లయ్య మరియు వివిధ సంఘాల నాయకులు సహాయ సంక్షేమ అధికారి వెంకటేష్, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ సంక్షేమ అధికారులు మరియు కళాజాత బృందం పాల్గొన్నారు,

## కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 14:
తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు కుంభాల లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ ఆయన అంటరానితనం మరియు కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహోన్నత వ్యక్తి అంబేత్కర్ రాజ్యాంగ పరిషత్ ముసాయిదా కమిటీకి చేర్మెన్ గా పనిచేశారు ఆయన రాజ్యాంగంలో సమానత్వం సామజిక న్యాయం మరియు వ్యక్తిగత హక్కుల సూత్రాలను పొందుపరిచారు ఆయన రాజ్యాంగంలో వెనుకబడిన వర్గాల సంక్షేమం మరియు



అభివృధికి హామీ ఇచ్చారు అంబేద్కర్ సామజిక న్యాయం సమానత్వం మరియు వ్యక్తిగత హక్కుల కోసం ఆయన చేసిన కృషి ఎన్నటికీ మరువలేనిది ఆత్మగౌరవ అగ్గిబారట ఆయన సమాజంలో అందరి గురించి మాట్లాడి అందరికి సమాన హక్కులు కల్పించిన సమతా మూర్తి ఆయన, ఆయనే ఈ దేశ భవిష్యత్తును దశ దిశా చూపిన మార్గదర్శి, నిత్య నిఘంటువు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆయనకు మనం ఏమిచ్చిన ఆయన రుణం ఎన్నటికీ తీర్చుకోలేం, ఆయన చూపిన బాటలో వీలైనంత వరకు పని చేయడమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి రాజ్యాంగ నిర్మాత డా" బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఆ సమతా మూర్తికి ఘన నివాళులు అర్పిస్తూ ఈ కార్యక్రమం లో తెలంగాణ జనసమితినాయకులు పుల్ సింగ్ రవి రాజు బీసీ ఎస్సీ ఎస్టీ మరియు వివిధ కుల సంఘ నాయకులు క్యాతం సిద్దారాములు గణేష్ నాయక్ నాగరాజు రాజేందర్ వినోద్ నాయక్ జబ్బార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మర్కల్ గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

సదాశివ నగర్.ఏప్రిల్ 14 ప్రజాజ్యోతి :
సదాశివ నగర్ మండల్ మర్కల్ గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు సామాజిక సమరసతా వేదిక అధ్యక్షులు తుమ్మ రామచంద్రం మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం త్యాగమయం, కర్మమయం, తపోమయం. ఆయన పలుకు, ఆయన వ్యవహరణ తీరు, ఆయన నాయకత్వ లక్షణం, ఆయన సంఘటనా దక్షత, అందరిని కలుపుకుంటూ ముందుకు పోవడంలో ఆయన చూపిన ప్రతిభ, ఆయన పాండిత్యం అన్నీ విలక్షణమైనవి. అట్టడుగు కుటుంబంలో జన్మించి, తనసంకల్ప బలంతో మహామనిషిగా ఎదిగిన వ్యక్తి ఆయన. డా. బీ.ఆర్. అంబేద్కర్ గారు భారత దేశ చరిత్రలో సామాజిక సమానత్వం కోసం పోరాడిన గొప్ప యోధుడిగా నిలిచారు. ఆయన జీవితమంతా అన్యాయ వ్యవస్థలపై తిరుగుబాటు చేస్తూ, అణగారిన వర్గాల హక్కుల కోసం కృషి చేశారు.భారత రాజ్యాంగ నిర్మాతగా, అంబేద్కర్ గారు అందరికీ సమాన హక్కులు కల్పించే విధంగా నిబంధనలు రూపొందించారు. కుల, మత, లింగ, జాతి ఆధారిత భేదాలను తొలగించేలా రాజ్యాంగాన్ని రూపొందించడం ఆయన దూరదృష్టిని



ప్రతిబింబిస్తుందనీ.విద్యే విముక్తికి మార్గం" అని నినాదం చేసిన ఆయన, అణగారిన వర్గాల్లో విద్య ప్రాధాన్యతను పెంచేందుకు ఉద్యమించారు. విద్య ద్వారా సాధ్యమయ్యే స్వాభిమానం, చైతన్యం ద్వారా సమానత్వం సాధించవచ్చని ఆయన నమ్మారు.అంబేద్కర్ గారు వర్ణవ్యవస్థను తీవ్రంగా విమర్శించి, సమాజంలో అన్ని వర్గాలకు సమాన హక్కులు, అవకాశాలు ఉండాలన్న దృఢ సంకల్పంతో కృషి చేశారు. అయన కృషి భారత సమాజాన్ని మారుస్తూ, ప్రజలలో చైతన్యం నింపింది. డాక్టర్ అంబేద్కర్ ను మనం నేటికి న్యాయం, సమానత్వం, మానవ హక్కుల ప్రతీకగా గుర్తించా లన్నారు. అనంతరం గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు ఘనంగా సన్మానించడం జరిగినది. కార్యక్రమంలో విభాగ్ సహ సంమ్యోజక్ సంగన్న గారి బాల్ రాజ్ గౌడ్ జిల్లా అధ్యక్షులు అమృత రాజేందర్, ప్రధాన కార్యదర్శి మన్నె కృష్ణ, కార్యదర్శి జంగం ప్రశాంత్ మహిళా కన్వీనర్ అమృత రవళి, ప్రతిష్టిత వ్యక్తుల సంపర్క ప్రముఖ్ క్రిష్ణ మూర్తి, కళాశాల ప్రముఖ్ రాజేంద్ర ప్రసాద్, హేమలత, సుష్మ, బాలకృష్ణ, గ్రామ ప్రముకులు ఆశయ్య, బత్తుల నారాయణ,సంగం,లింగగౌడ్,బాల్ రెడ్డి,లింగం, మహేష్,సంజీవులు, పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

సదాశివనగర్, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):
సదాశివ నగర్ మండల్ మర్కల్ గ్రామం నందు ఉన్న




తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి నందు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి ని ప్రిన్సిపల్ డాక్టర్. సి. శోభారాణి ఆధ్వ ర్యంలో చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో అధ్యాపకులు సి. కృష్ణవేణి, సరిత, శైలజ, చక్కని మరియు విద్యార్థులు పాల్గొని, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు తదనంతరం ఆయన దేశానికి చేసిన సేవలు మరియు మనకు అందించిన రాజ్యాంగం గురించి గొప్పగా స్మరించుకున్నారు.

# వజ్రోత్సవ సభను విజయవంతం చేయాలి

### సన్నాహక సమావేశం లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

తొగుట ఏప్రిల్14 (ప్రజా జ్యోతి) : కార్యకర్తల బిక్ష తోనే తాను ఈ స్థాయికి





చేరుకోవడం జరిగిందని, వారి ఋణం తీర్చుకోలేనిదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.. బి అర్ ఎస్ పార్టీ 25 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 27న వరంగల్ లోని ఎల్కతుర్తి లో నిర్వహించనున్న వజ్రోత్సవ సభ సందర్భంగా తొగుట మండల పార్టీ నాయకులతో తుక్కాపూర్ లోని లక్ష్మి నర్సింహా స్వామి ఫంక్షన్ హాల్లో సన్నాహక సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎన్నికల సమయం లో తాను ఆపదలో ఉన్నా మీరంతా ఒక్కటై నాకు ఘన విజయం అందించారని, మీకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. దుబ్బాక అంటేనే ఉద్యమాల గడ్డ అని, బీ ఆర్ ఎస్ పార్టీ కే ప్రజలు పట్టం కడుతున్నారన్నారు. కెసిఆర్ ఏ పిలుపునిచ్చినా దుబ్బాక నియోజకవర్గ ప్రజలు తండోప తండాలుగా తరలి వొచ్చి విజయవంతం చేయడం జరిగిందన్నారు.. కెసిఆర్ హయాంలోనే మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టు లతో పాటు ప్రధాన కాలువలు కూడా పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. ఉప కాలువలు నిర్మించి ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని ఎన్నో మార్లు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మా పంట పొలాలకు నీళ్లు ఇచ్చిన తర్వాతే మల్లన్న సాగర్ నీళ్లు బయటకు తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. నీళ్ల కోసం దుబ్బాక నియోజకవర్గ రైతులు అల్లాడుతుంటే, డిపాజిట్ రానివాళ్లు కొబ్బరికాయలు కొట్టడం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా బి ఆర్ ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసే వారికి, కష్ట కాలంలో పార్టీ కి అండగా ఉండేవారికే ప్రాధాన్యత ఇస్తామన్నారు..

వజ్రోత్సవ సభకు చీమల దండులా తరలివొచ్చి విజయవంతం చేయాలని కోరారు.. అంతకు ముందు రాజ్యాంగ నిర్మాత డా :బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.. మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్ లు కే హరికృష్ణా రెడ్డి,కుర్మ యాదగిరి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరి మల్లారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు గడీల అనిత లక్ష్మారెడ్డి, బక్క కనకయ్య, మాజీ రైతుబంధు అధ్యక్షులు బోధనం కనకయ్య, నాయకులు వేల్పుల స్వామి, మాదాసు అరుణ్ కుమార్, నందారం నరేందర్ గౌడ్, బాలరాజు తదితరులు మాట్లాడారు.. కార్యక్రమం లో మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాలకు చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు

తొగుట ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి): భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతోత్సవాలు తొగుట మండలం లోని వెంకట్రావుపేట్ లో అంబేద్కర్ సమతా యూత్ అధ్యక్షుడు కల్లెపు భాను చందర్ రావ్ ఆధ్వర్యం లో అట్టహాసంగా





నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహ ప్రాంగణమంతా నీలి తోరణాలు ,పూలతో అందంగా ముస్తాబు చేశారు.అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఆయన త్యాగాలను స్మరించుకున్నారు.కేక్ కట్ చేసి క్రాకార్స్ పేల్చి వేడుకగా అంబేద్కర్ జయంతినీ జరుపుకున్నారు.అంబేద్కర్ ఏ ఒక్క కులానికో మతానికో సంబంధించిన వాడు కాదని భారత దేశ ప్రజలందరికీ నాయకుడని బడుగు జీవుల జీవితాల్లో వెలుగులు నింపిన సూర్యుడు అని అలాంటి మహనీయుడికి కులాన్ని అంటగట్టొద్దని అన్నారు.ప్రజలందరికీ హక్కుల పంచిన అంబేద్కర్ లాంటి ప్రజానేత మరొకరు ఉండరని కొనియాడారు.ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి ఈదుగల్ల కర్ణాకర్ ,పంచాయతీ కార్యదర్శి రవీందర్,యూత్ సభ్యులు,చిన్నారులు గ్రామస్థులు,యువకులు పాల్గొన్నారు.

## కుద్దుస్ కుటుంబానికి బియ్యం అందజేత

జగదేవపూర్: ఏప్రిల్14(ప్రజాజ్యోతి)

జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ల కుద్దుస్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. కాగా తీగుల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నేత



నారపాక పరుశురాం సోమవారం జన్మదినం సందర్భంగా కుద్దుస్ కుటుంబానికి 50 కిలోల సన్న బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా పరశురాం మాట్లాడుతూ తన పుట్టినరోజు నాడు కుటుంబానికి తమ వంతు సహాయంగా 50 కిలోల బియ్యం అందజేయడం సంతోషంగా ఉందన్నారు. జన్మదినం అంటే సంబరాలు చేసుకోవడం జరుగుతుందని, అలాగే సంబరాలకు దూరంగా ఉంటూ సామాజిక సేవ చేయాలని సంకల్పంతో సేవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. కుటుంబానికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ యువకులు లోకేష్, సంతోష్, నిఖిల్ రెడ్డి, మహేష్ శివశంకర్ బాలకృష్ణ రమేష్ కృష్ణ, విజయ్, ఐలయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారమే అంబేద్కర్ కు నిజమైన నివాళి

### తిగుల్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

జగదేవపూర్: ఏప్రిల్14(ప్రజాజ్యోతి)

బహుజనుల రాజ్యాధికారమే బాబాసాహెబ్ అంబేద్కర్ కు నిజమైన నివాళి అని బహుజనులంతా ఐక్యంగా కలిసి పోరాటం చేయాలని అంబేద్కర్ సంఘం నేతలు పేర్కొన్నారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒకరు కృషి చేయలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఏకతాటిపై వచ్చి బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుగన్న రాజ్యాధికారం సాధించాలని కోరారు. ఓటు హక్కుతో కోటలు కూల్చవచ్చని ఓటును నోటుకు అమ్ముకోవద్దని అవగాహన కల్పించారు. ముఖ్యంగా బహుజన యువత మేలుకొని బాబాసాహెబ్ కలలుగన్న రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నేతలు ఎల్లయ్య, ఐలయ్య, బిక్షపతి, ఈశ్వర్, సత్యనారాయణ, రమేష్, లక్ష్మణ్, నవీన్, విజయ్, మల్లేశం, బాలకృష్ణ, ఉప్పలయ్య, శ్రీకాంత్, ఐలయ్య, ప్రవీణ్, వివిధ పార్టీల నాయకులు భూమయ్య, మహేందర్ రెడ్డి, భానుప్రకాష్ రావు, సుధాకర్ రెడ్డి, కృష్ణమూర్తి, మల్లేశం, ఎల్లారెడ్డి, బిక్షపతి, నర్సింహ్మారెడ్డి, శివశంకర్, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ , రాజు, తదితరులు పాల్గొన్నారు,

## అంబేద్కర్ ఆభయ హస్తం పథకం వెంటనే అమలు చేయలి

రాయపోల్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి

ఎన్నికలలో హామి ఇచ్చి నట్లు అంబేద్కర్ ఆభయ హస్తం 12 లక్షల ఆర్థిక సహాయ పథకం అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ వినతిపత్రం సమర్పించారు. డాక్టర్ బి.అర్ అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకుని సోమవారంనాడు డాక్టర్ బి.అర్.అంబేద్కర్ సచివాలయ లో ప్రజా సంఘాలు, పలు సంస్థల ప్రతినిధుల తో సిఎం ప్రజావాణి, ప్రజా సమాచార్ పోర్టల్, గిగ్,ప్లాట్ ఫామ్ వర్కర్స్ ముసాయిదా చట్టం పై సమావేశం జరిగింది. ఈసందర్భంగా డిబిఎఫ్ నేత పి.శంకర్ అయిదు డిమాండ్ లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. దళితుల సమగ్ర అభివృద్ధి కి ప్రణాళికలు రూపొందించాలని,అంబేద్కర్ ఆభయ హస్తం పథకం ప్రవేశ పెట్టాలని,దళితులను చిరు వ్యాపారులుగా,పారిశ్రామిక వేత్తలుగా మార్చేందుకు ఎస్సీ ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధులను ఖర్చు చేయాలని,ఎస్సీ, ఎస్టీ ల పై దాడులను ఆరికట్టాలని,ఇందిర క్రాంతి పథకం లో పని చేస్తున్న మార్కెటింగ్ ఎస్.అర్.పిలను రెగ్యులరైజ్ చేయాలని ముఖ్యమంత్రి కి విన్నవించినట్లు శంకర్ తెలిపారు.ప్రజా అనుకూల చట్టాలను అమలు చెసి డాక్టర్ అంబేద్కర్ సామాజిక న్యాయాన్ని అందించాలని కోరారు.

# స్ఫూర్తి ప్రధాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్

### – ఎస్సై చంద్ర మోహన్, మాజీ ఎంపీపీ రేణుక
### – జేఏసీ అధ్యక్షులు మాసపాక యాదగిరి
### – అంబేద్కర్ జయంతి ఉత్సవ అద్యక్షులు మహేష్

జగదేవపూర్:ఏప్రిల్14(ప్రజాజ్యోతి)

అక్షరమే ఆయుధంగా ఉన్నత శిఖరాలను అధిరోహించిన విద్యా కుసుమం, అసమానతలు, అంటరానితనం నిర్మూలనకై



అహర్నిశలు పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త, విభిన్న సంస్కృతుల భారత దేశం రాజ్యాంగాన్ని రూపొందించేందుకు విశేష కృషి చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యావత్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రధాత అని స్థానిక జగదేవ్ పూర్ ఎస్సై చంద్ర మోహన్, మాజీ ఎంపీపీ రేణుక జేఏసీ అధ్యక్షులు మాసపాక యాదగిరి లు కొనియాడారు.

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం జగదేవపూర్ మండలం కేంద్రం లో అంబేద్కర్ జయంతి ఉత్సవ అధ్యక్షులు మహేష్ కుమార్ రాష్ట్ర నాయకులు మరాఠీ కృష్ణ మూర్తి, జిల్లా అధ్యక్షులు గుర్జకుంట రామస్వామి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రాజు, జిల్లా ఉపాధ్యక్షులు శివదాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భావితరాల భవిష్యత్తుకై రాజ్యాంగం ద్వారా బలమైన పునాది వేసిన అంబేద్కర్ స్ఫూర్తిని తీసుకొని యువత ముందుకు రావాలన్నారు. యువత మతపదార్థాలకు బానిస కావద్దని తెలిపారు.రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రగతి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలని వ్యక్తి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఏబిసి వర్గీకరణ జీవోను విడుదల చేశారన్నారు. ప్రభుత్వ ప్రైవేటు సంస్థల లో కాంట్రాక్టు పనుల్లో, నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్లు కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి ఉన్నత ఉద్యోగాలు సాదించాలని యువతకు తెలియజేశారు. అంతకుముందు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఎల్లమ్మ దేవాలయం నుండి పెద్ద ఎత్తున యువత బైక్ ర్యాలీపై వెళ్లడం జరిగింది. ఏప్రిల్ మాసం మహనీయుల మాసం కాబట్టి మండల కేంద్రంలో ఉన్న మహనీయులకు పూవ్వుల దండలతో సత్కరించడం జరిగింది. జై భీమ్ నినాదాలతో ఎల్లమ్మ టెంపుల్ నుండి సభ స్థలం వరకు నినాదాలు చేసుకుంటూ వెళ్ళారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులను ఆహ్వానిస్తూ.... అంతకుముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పువ్వుల దండ వేసి నివాళులర్పించారు. జగదేవపూర్ అంబేద్కర్ చౌరస్తా నీలిమయం తో నింపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంజీఎఫ్ జిల్లా నాయకులు కురాడపు భాస్కర్, గడ్డ%శీ% వెంకటేశం,కురాడపు బాబు,జంగనీ బాలు,మచ్చ బాబు,గణేష్, దినేష్ నాగరాజు యాదగిరి,పెద్దలు, సంజీవులు,మహేందర్, కురాడపు సతీష్, సాయిలు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

### మెదక్ జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు బాసన్నగారి బాల్ రాం
### ఘనంగా అంబేద్కర్ 134 వ జయంతి

అల్లాదుర్గం ఏప్రిల్ 14 ప్రజాజ్యోతి ):

అల్లాదుర్గం మండలం లోని అన్ని గ్రామాలల్లో అంబేద్కర్ 134 వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత, దళిత హక్కులకు మార్గదర్శకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహనికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మహనీయుడని మెదక్ జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు బాసన్న గారి బాల్ రాం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీంరావ్ రాంజీ అంబేద్కర్ గారు, ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అని అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని స్వాతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పిఅని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా నిర్దేశం చేసిన మహానీయుడని కొనియాడారు. అంబేద్కర్ గారి ఆశయాల సాధన దిశగా నేటి యువత నడుం బిగించి ఆయనను ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోవాలని ముందుకు సాగాలని సూచించారు.భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆ మహనీయుడి జయంతిని పురస్కరించుకొని పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. సమాజంలోని సామాజిక అసమానతలను తొలగించి, అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలనే లక్ష్యంతో డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో అనేక అంశాలకుహొచోటు కల్పించారని అన్నారు. ప్రజలంతా మొదట విద్యావంతులైతేనే ఉన్నతమైన సమాజం ఏర్పడుతుందని నమ్మి ఆ దిశగా కృషిచేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం అందరికీ దక్కేలా రాజ్యాంగ రూపకల్పన చేశారని తెలిపారు. ఆయన కల్పించిన హక్కుల తోనే నేడు మనమంతా స్వేచ్ఛగా జీవిస్తున్నామని స్పష్టం చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ కుల మత అసమానతలు లేకుండా స్వేచ్ఛగా జీవించాలని అంబేద్కర్ కలలుగన్నారని,ఆ మహనీయుడు ఇచ్చిన స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమం లో నాయకులు బాలకిషన్, సూర్యకుమార్ రమేష్, దుర్గయ్య తదితరులున్నారు.



## ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 14:

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమ వారం ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా కేంద్రంలో రాందాస్ చౌరస్తా, పోస్ట్ ఆఫీస్





సర్కిల్ వద్ద డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్హొజయంతి వేడుకలను ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించగా, కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగాహొడాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ మెదక్ ఆర్డీవో రమాదేవి, తహసిల్దార్ శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, వివిధ కుల సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి కలెక్టర్ పూలమాల వేసి నివాళు ల ర్పించారు.హొఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు.అంబేద్కర్ గారి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో అసమానతలను రూపుమాపడానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నా జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్

### మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్

జహిరాబాద్,ఏప్రిల్ 14( ప్రజా జ్యోతి న్యూస్)

జహిరాబాద్ పట్టణంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన





వేడుకల్లో డాక్టర్ ఏ చంద్రశేఖర్ పాల్గొని ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహనికి పూలామాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు, మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడు అని ప్రపంచం గుర్తించిన మేధావి అని, అంటరాని తనం వీరోచిత పోరాటం చేసిన గొప్ప తిరుగు బాటు దారుడాని అన్నారు. దేశానికి రాజ్యాంగాన్ని అందించి అందరికీ సమాన హక్కులు కల్పించారని, ఓటు అనే ఆయుధాన్ని దేశ ప్రజలకు హక్కుగా ఇచ్చారని, దేశం కోసం ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కండేం, నర్సింలు, మాజీ జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు మాజీ ఎంపిటిసి అశోక్, కాంగ్రెస్ నాయకులు హుగ్గేలి రాములు, శుక్లవర్ధన్ రెడ్డి, ఖాజా, నాయీమ్, మొయిజ్, స్వామి, వివిధ విభాగాల నాయ కులు అంబేద్కర్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాలు మెచ్చిన మహనీయుడికి ఘన నివాళులు

- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎస్సై విఠల్ రెడ్డి





**తాండూర్ ఏప్రిల్ 14 ప్రజాజ్యోతి** : ప్రపంచ దేశాలను అబ్బురపరిచే విధంగా ఎక్కడ లేనివిదంగా లిఖితపూర్వక రాజ్యాంగాన్ని అందించిన మహానేతకు నిత్యం స్మరిచ్చుకోవాల్సిన అవసరం కూడ ఉందని కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ఆనంద్ కుమార్ గుర్తు చేశారు. సోమవారం రోజు తాండూర్ మండలం చెన్గేష్ పూర్, కోనాపూర్ గ్రామాలతో పాటు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ముందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంతో పాటు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగమే లేకుంటే బడుగు బలహీన వర్గాల వారు రాజ్యమేలే పరిస్థితులు ఉండేవా అంటూ ప్రశ్నించారు. ఒక పేద కుటుంబంలో జన్మించిన బాబాసాహెబ్ అంబేద్కర్ ఎంతో శ్రమించి ఉన్నత చదువులు చదివి ప్రపంచ స్థాయిలోనే ఒక మేధావిగా ఎన్నో డిగ్రీలు పూర్తి చేసి పట్టబద్రుడిగా తన మేధాశక్తిని రాజ్యాంగం రచించడం కోసం రూపొందాల్సిన రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. ప్రపంచ దేశాలలో మరెవరికి సాధ్యం కానీ నిద్ర రాజ్యాంగాన్ని మనకు అందించిన గొప్ప శక్తిమంతుడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం గౌడ్,గూడెపు శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్ గౌడ్, పి శ్రీనివాస్ రెడ్డి,జే శేఖర్,ప్రశాంత్ గౌడ్,వెంకటేష్,వై గోవింద్ రాజ్ గౌడ్, కుర్వ మల్లప్ప, శంకర్, నరేష్, పంచాయతీ కార్యదర్శి వీరప్ప, తదితరులు ఉన్నారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**పరిగి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** : మహనీయులు, ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పరిగి మాజీ కొప్పుల మహేష్ రెడ్డి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తి గా తీసుకొని సమాజం లోని ప్రతి ఒక్కరూ వారి అడుగుజాడల్లో నడవాలని, ప్రతి ఒక్కరు గొప్ప స్థాయికి చేరాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ కుమార్, మాజీ ఏయంసి చైర్మన్ సురేందర్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలి, రవి కుమార్, ఎదిరే కృష్ణా, మౌలానా మాజీ సర్పంచులు, పిఏసి ఎస్ డైరెక్టర్‌లు మైనారిటీ సీనియర్, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత ప్రతి ఒకరికి ఆదర్శం

- అందరివాడు డాక్టర్ అంబేద్కర్
- తాండూర్ మాజీ ఎమ్మెల్యే-పైలెట్ రోహిత్ రెడ్డి





**యాలాల్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** : రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచారని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. సోమవారం బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా యాలాల మండల దేవనూరు గ్రామంలో డాక్టర్ అంబేద్కర్,శివాజీ మహారాజ్ విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నేటి యువత అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, బీ ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేట్లి ఆశన్న,మాజీ ఎంపీటీసీ మంత్రి వెంకటయ్య,కృష్ణ,వెంకటయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## అంబరా నంటిలా అంబేద్కర్ జయంతి వేడుకలు

- బూర్గుల గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన గ్రామస్తులు







**ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి)** : భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బల హీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి అంబరాన్ని అంటేలా జరిగాయి. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఫరూక్నగర్ మండలం బూర్గుల గ్రామంలో జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భం గా గ్రామ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి జై భీమ్ అని నినాదాలు చేశారు. అనంతరం గ్రామ నాయకులు మాట్లాడుతూ అం బేద్కర్ భారతదేశం గర్వించదగ్గ ముద్దుబిడ్డ అని, ఆయన భారతరత్న అని బడుగు బలహీన వర్గాల ప్రజలు నేడు తలెత్తుకొని సమాజంలో గౌరవంగా తిరగ కలుగుతున్నారంటే అది అంబేద్కర్ చలవేనని వారన్నారు. అంబేద్కర్ ఆశయాలకు కట్టుబడి ఆయన చూపిన మార్గంలో నడవలని గ్రామ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల ఆత్మబంధువు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్





**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి)** : రాజ్యాంగ ప్రదాత, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు భారతరత్న డాక్టర్ భీం రావు అంబెద్కర్ అని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాల్లో భాగంగా పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి లతో కలసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం ఏర్పాటు చేసిన సభలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ....మహనీయులు ఇచ్చిన స్ఫూర్తి భవిష్యత్తు సమాజానికి సామాజిక బాధ్యత, సమాజ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. రాజ్యాంగమే ఈ దేశానికి, ప్రజలకు రక్ష, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరి మీద ఉందని స్పీకర్ తెలిపారు. రాజ్యాంగం కింద మనం ఎలా స్వేచ్ఛగా బతుకున్నామో రాజ్యాంగ పరిరక్షణకు ఎలా వ్యవహరించాలో భవిష్యత్తు తరాలకు తెలవాలని సూచించారు. అంబేద్కర్ అనేది ఒక పేరు కాదు, అది ఈ దేశ ప్రజల జీవన రేఖ. దళిత, బడుగు బలహీన వర్గాల జీవితాలకు వెలుగును ఇచ్చిన సూర్యుడు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఒక నక్షత్రం, ఎందుకంటే నక్షత్రం స్వయం ప్రకాశితం. తాను వెలుగుతూ..తన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలకు వెలుగులు పంచుతుంది. నక్షత్రం మాదిరిగానే అంబేద్కర్ తాను జీవితంలో అత్యున్నత స్థానానికి వెలిగి... తన చుట్టూ ఉన్న సమాజానికి వెలుగులు పంచిన మహనీయుడు బాబాసాహెబ్ అన్నారు. ఈరోజు దేశంలో అట్టడుగు వర్గాలు విద్య, ఉద్యోగాలలో తమ వాటాను పొందుతూ, రాజకీయ రంగాలలో కీలకమైన పదవులలో ఉంటున్నారు అంటే దానికి కారణం అంబేద్కర్ గారే కల్పించిన రిజర్వేషన్లు మాత్రమేనని, ఆయన రాసిన రాజ్యాంగం వల్లనే నేను ఈ రోజు రాష్ట్రంలో అత్యున్నత పదవి అయిన శాసనసభ సభాపతి అయ్యాను. భారతదేశంలో ఉన్న భిన్నత్వం ప్రపంచంలో ఏ దేశంలో లేదు . భిన్న కులాలు, విభిన్న భాషలు, భిన్న జాతులు, భిన్న మతాలు భిన్న సంస్కృతులు ఉండడం వల్ల మన రాజ్యాంగం రాయడానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని, ప్రపంచంలోని దాదాపు 60 ప్రజాస్వామ్య దేశాల రాజ్యాంగాలను పరిశీలన చేసి అతి విలువైన మన రాజ్యాంగాని రాజ్యాంగ రచనా కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపొందించడం జరిగిందని తెలిపారు. అణగారిన వర్గాల ప్రజలు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో సమాన అవకాశాలను అందిపుచ్చుకుని అభివృద్ధి పథంలో నడవడానికి డా. బీ. ఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ బద్దమైన రిజర్వేషన్లు ఒక కారణమని ఆయన తెలిపారు. జీవనది ఎల్లప్పుడూ ఎలా ప్రవహిస్తుందో అలాగే అంబెద్కర్ విజ్ఞానం శతాబ్దాల పాటు ఈ దేశ యువతకు స్ఫూర్తిని ఇస్తుందని ఆయన తెలిపారు. రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలు రెండు అటు పాలకులను, ఇటు ప్రజలను, క్రమశిక్షణమైన పద్ధతుల్లో దేశ ప్రగతికి తోడ్పడుతున్నాయి. అంబెద్కర్ రచించిన రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడుకి సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా సమానమైన అవకాశాలు కల్పించిందని ఆయన పేర్కొన్నారు. పూరి గుడిసెలో, గిరిజన గూడేలల్లో పుట్టిన వారు కూడా దేశ అత్యున్నత పదవులు పొందుతున్నారంటే అంటే దానికి ఏకైక కారణం అంబేద్కర్ అందించిన రిజర్వేషన్ల పుణ్యమే అని ఆయన తెలిపారు. రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులు, స్వేచ్ఛ స్వాతంత్ర్యం, సంక్షేమ కార్యక్రమాల అమలు అందరికీ అందాలి అప్పుడే అంబేద్కర్ కన్న కలలు నెరవేరుతాయని స్పీకర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలన్నారు. విభిన్న ప్రాంతాలు, భాషలు కలగలిసి జీవిస్తున్న దేశంలో కులాలకు, మతాలకు అతీతంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కలెక్టర్ కొనియాడారు. చిన్ననాటి నుండి వివక్షకు గురి అయినప్పటికీ, బాధలను అధిగమించి ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహా గొప్ప వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ ఆయన అన్నారు. జయంతి ఉత్సవాల్లో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్డీఓ వాసుచంద్ర, ఎస్సిడి డబ్ల్యూఓ మల్లేశం, ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, పెద్ది అంజి, బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద పటేల్, దళిత సంఘాల నాయకులు భీమయ్య, శంకర్, పెండ్యాల అనంతయ్య, ఆనంద్, అశోక్, కృష్ణయ్య, రాములు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గన్ను కన్నా పెన్ను బలమైనది

- అంబేద్కర్ అందరివాడు ఆయన ఆశయాల కోసం కృషి చేయాలి
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్





**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి)** : అంబేద్కర్ ఆయుధంతో కాకుండా పెన్నుతో యుద్ధం చేసి అణగారిన వర్గాలకు సామాజిక భద్రత కల్పించాడని మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జై భీమ్ అనే పదం కేవలం ఎస్సీలకు సంబంధించిన పదం అనుకునే వాళ్ళు ఇప్పటికి చాలామంది ఉన్నారు, జై భీమ్ అనేది ఎస్సీలకు సంబంధించిన పదం కాదు జై అంటే విజయానికి భీమ్ అనే పదం బలానికి సూచిక అన్నారు. మహాభారతంలో భీముని బలానికి ప్రతీకగా భీమ్ అనే పదాన్ని వాడడం జరుగుతుంది. మహాభారతంలో భీముడు భుజబలంతో యుద్ధం చేస్తే మన సమాజంలో అంబేద్కర్ బుద్ధిబలం తో యుద్ధం చేశారు. భీముడు గన్ను తో (ఆయుధంతో) యుద్ధం చేస్తే, అంబేద్కర్ పెన్నుతో యుద్ధం చేశారు. భీముడు కురుక్షేత్రం లో యుద్ధం చేస్తే అంబేద్కర్ ధర్మ యుద్ధం చేశారు. భుజబలం మరియు బుద్ధి బలం యొక్క కలయికనే జై భీమ్ గా పరిగణిస్తాం. భుజబలం బుద్ధిబలం రెండు పొందాలనే ఉద్దేశంతో జై భీమ్ అనే నినాదాన్ని ఉపయోగించడం జరుగుతుందన్నారు. అంబేద్కర్ బోధించు, సమీకరించు, పోరాడు అనే విషయాన్ని మనకు తెలియజేశారు. రాజ్యాంగంలో పౌరులకు కల్పించిన హక్కులు ఎంత ముఖ్యమో విధులు కూడా అంతే ముఖ్యమని బోధించాలి. మూఢనమ్మకాలను తొలగించాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది అన్నారు. అంబేద్కర్ అనగారిన వర్గాల కోసం ఎంతగా పోరాడారో లింగ వివక్ష నిర్మూలన కూడా అంతే కృషి చేశారు. అంబేద్కర్ గారి ఆశయ సాధనకు మనమందరం కృషి చేయాలి. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి







**చేవెళ్ల ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి)** : అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయనను ఆదర్శంగా తీసుకోని యువత ముందుకు సాగాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. సోమవారం భారతీయ న్యాయవాది ఆర్థిక శాస్త్రవేత్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రం, చేవెళ్ల మండల పరిధిలోని ఇంద్ర రెడ్డి నగర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. రాజ్యాంగ రూపకర్తగా, న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా ఇలా అన్ని రంగాల్లో సేవ చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అంటరానితనం, కుల నిర్మూలనే లక్ష్యంగా అనేక ఉద్యమాలు చేసి ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మాజీ ఎంపీపీ మంగలి బాల్ రాజ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మర్పల్లి కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు, ముడిమ్యాల పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సత్తయ్య, జనార్ధన్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, చేవెళ్ల మండల మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, సీనియర్ రిపోర్టర్ గోపాల్, న్యాయవాది రామకృష్ణ, సోషల్ మీడియా ఇన్చార్జ్ బురాన్ సురేష్, జనార్ధన్, నర్సింలు, అంబేద్కర్ సంఘం నాయకులు రమేష్, రవి, అజయ్, అశోక్, సురేందర్, నాగేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న మిరియాల పీతం



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి)** : బడుగు బలహీన వర్గాల శాజ్యోతి,భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాబబ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా చందానగర్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మిరియాల పీతం పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆ మహనీయుని ఎనలేని దేశ సేవను గుర్తుచేసుకోవాలని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో శేర్లింగంపల్లి ఇంచార్జ్ మరియు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ జగదీశ్వర్ గౌడ్ బిఆర్ అంబేద్కర్ అభిమానులు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు

- సబండ వర్గాలకు న్యాయం చేసే విధంగా రాజ్యాంగ రూపకల్పన
- పండుగల జయంతి ఉత్సవాలు





**తాండూర్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొని ఘన నివాళులు అర్పించారు. సోమవారం రోజు తాండూర్ పట్టణంలోని అంబేద్కర్ పార్క్‌లో గల రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో ప్రఖ్యాతిగాంచిన గొప్ప గొప్ప యూనివర్సిటీల్లో విద్యను అభ్యసించిన మహనీయుడు తాను చదివిన చదువు వృధా కాకూడదనే ఆలోచన మేధస్సుతో భారతీయుల అభ్యున్నతికి తరతరాలుగా ఉపయోగపడాలనే సంకల్పంతో ఎంతో శ్రమించి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అన్నారు. భారతదేశం అనేది ప్రపంచదేశాల్లో అత్యంత శక్తివంతమైన దేశంగ ఉంది అనడానికి రాజ్యాంగమే నిదర్శనం అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పలువురు నాయకులు కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, నాయకులు పాల్గొన్నారు.

## రోడ్లపైన మురుగు పరుగు

- చెత్తతో నిండిపోయిన మురుగునీటి కాలువ
- పట్టించుకోని అధికారులు



**తాండూర్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** : వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం అల్లాపూర్ గ్రామంలో పారి శుద్ధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిపోయింది. గ్రామంలోకి వెళ్లే ప్రధాన రోడ్డుపై మురుగు నీటి నిలువలు అధికంగా ఉండడంతో దోమల బాధలు రోజు రోజుకు ఎక్కువైపోయాయి. గ్రామ ప్రజలు గ్రామంలోకి వెళ్లేందుకు నిత్యం మురుగునీటిలో నుంచి వెళ్ళాక తప్పడం లేదు. గ్రామంలో ఉన్న అన్ని మురుగునీటి కాలువల నుంచి వెళ్ళే మురుగు నీళ్లు బయటకు వెళ్లేందుకు అన్ని అడ్డంకులే ఉన్నాయి. గ్రామంలోని మురుగునీరు వెళ్లేందుకు సైట్ డ్రైనేజ్ కాలువలు గతంలో నిర్మించినప్పటికీ అవి పూర్తిగా శిథిలవస్త స్థితికి చేరుకున్నాయి. దీంతో మురుగునీరు వెళ్లడం కోసం సరైనా కాలువలు లేకపోవడంతో రోడ్లపైన మురుగునీరు నిలిచిపోయి కంపుకొట్టే పరిస్థితి దాపురించింది. మురుగునీరు బయటికి వెళ్లడం కోసం పరిష్కారం లేదా అంటూ గ్రామానికి చెందిన ఎంతోమంది ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇదంతా వ్యవహారం చూసినప్పటికీ గ్రామ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. రోజు వృధాగా వెళ్లే మురుగునీరు అంతా రోడ్డుపై నిలిచిపోవడంతో మంచినీటి సరఫరా పైపుల్లోకి మురుగునీరు చేరె పరిస్థితుల సైతం కనిపిస్తున్నాయి. ఇలాగే కొనసాగితే గ్రామంలోని ప్రజలు అనారోగ్యం భారీనా పడక తప్పదని పలువురు హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా చెత్త చెదారం రోజు ట్రాక్టర్ల ద్వారా తొలగించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డుపై డంపింగ్ వ్యవస్థగా మారిపోయింది.

## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు



**తాండూర్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను తాండూరు మండలం అల్లాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. పలువురు యువజన సంఘం సభ్యుల సమక్షంలో జరిగిన ఈ ఉత్సవాలలో భాగంగా పలువురు యువకులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర అనంతరం అందరికీ సమానమైన న్యాయవ్యవస్థ తయారు చేయడం కోసం దేశానికి లిఖితపూర్వక రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. ప్రతి ఏటా ఏప్రిల్ 14న జరిగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను అన్ని వర్గాల వారు బీద,బడుగు వర్గాలు అనే తారతమ్యం లేకుండా ఓ పండుగల జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రజా ప్రతినిధులు శామప్ప, బీరప్ప, గోపాల్ రెడ్డి,యాదయ్య గౌడ్, మహేష్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు,పలువురు యువకులు పాల్గొన్నారు.

## యాలాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి నివాళులు అర్పించిన మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా





**యాలాల్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి** : భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ జయంతి యాలాల దేవనూర్, పగిడియాల్ ఘనంగా జరుపుకున్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో పగిడియాల్ గ్రామంలో అన్నదానం ఏర్పాటు చేశారు,బీజేపీ, బీఆర్ఎస్ ప్రజా సంఘాల నాయకులు అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా మాట్లాడుతూ రాజ్యాంగాన్ని,దేశానికి అందించిన సేవలను కొనియాడారు.ఆయన ఆశయ సాధనకు అందరు కృషి చేయాలని అన్నారు.బీజేపీ మండల అధ్యక్షులు శివకుమార్, రమ్యానాయక్, పగిడాల రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు

జగిత్యాల, ఏప్రిల్14, (ప్రజాజ్యోతి)

జగిత్యాల పట్టణంలో స్థానిక తహసిల్ చౌరస్తా వద్ద గల అంబెద్కర్ విగ్రహానికి పి ఆర్ టి యూ టీఎస్ జగిత్యాల జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బీఆర్ అంబెద్కర్ 134 జయంతి వేడుకలను ఘనంగా జరిపారు ఈ కార్యక్రమంలో నాయకులు రాజ్యాంగ నిర్మాత





ఆర్థికవేత్త న్యాయవాది స్వతంత్ర భారత దేశపు మొట్టమొదటి న్యాయ శాఖ మంత్రి దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రత్న డా%శ్రీశ్రీ% బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఏవిఎన్ రాజు భూపతి రావు రాజేందర్ రెడ్డి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వేణుగోపాలరావు మల్లారెడ్డి రాష్ట్ర కార్యదర్శులు జూపాక సుదర్శన్ రాజేందర్ రావు శ్యామ్ సుందర్ గంగాధర్ నాయకులు హరీష్, విజయరావు రాజేష్ సురేందర్ రమేష్ శ్రీధర్ గంగరాజు పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా భవన్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 14,(ప్రజాజ్యోతి)

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా మాజీ మంత్రివర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి మాట్లాడుతూ, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం తో ప్రపంచంలో భారతదేశం ప్రజాస్వామ్య విలువలతో వెలుగొందుతోంది. జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల కు రాజ్యాంగమే మూలం. కొన్ని శక్తులు రాజ్యాంగాన్నీ నీరుగార్చే కుట్ర చేస్తున్న తరుణంలో భారత రాజ్యాంగ పటిష్టత కోసం పాటుపడాలి. అఖిల భారత కాంగ్రెస్ ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, రాజ్యాంగ పటిష్టత కోసం కృషి చేయలన్నారు. రాజ్యాంగ విలువలను, నైతికతను పాటించినప్పుడే అంబేద్కర్ కు నిజమైన నివాళులు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ భారత దేశం లో ప్రజాస్వామ్య విలువలకు బాటలు వేశారు. అంబేద్కర్ దూరదృష్టి తో రాజ్యాంగంలో పేర్కొన్న నిబంధన లతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. అఖిల భారత కాంగ్రెస్ సూచనల మేరకు జగిత్యాల జిల్లా లో గ్రామ గ్రామాన జీవన్ రెడ్డి ఆద్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించుకుంటున్నాం అని అన్నారు.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వేడుకలు

జగిత్యాల టౌన్,ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి)

భారత స్వాతంత్ర్య సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత, బడుగు, బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత భారతరత్న డా౹౹ బి.ఆర్ అంబేద్కర్ జయంతి



సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రం లో తహసిల్ చౌరస్తా వద్ద డా౹౹ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్,జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,మాజీ ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ,ఎస్పీ అశోక్,అదనపు కలెక్టర్ బి ఎస్ లత,అంబేద్కర్ సంఘసభ్యులు,నాయకులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టుకు ఆర్థిక సాయం

చొప్పదండి, ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి):

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని చొప్పదండి మండలం కాట్నపల్లి కి చెందిన దళిత జర్నలిస్ట్ బండారి శంకర్ అనారోగ్యంగా ఉన్నారని తెలుసుకొని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు గాజంగి రాములు, కట్టెకోల లక్ష్మణ్, బండారి ఆంజనేయులు, కళ్లెం రాజు, పిట్టల లక్ష్మణ్, లింగంపల్లి రవికుమార్, కడారి లింగం, వెదిర అరవింద్, బండారి రాములు తదితరులు పాల్గొన్నారు.



# బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉంది

–ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి (ఏప్రిల్ 14)ప్రజా జ్యోతి : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ధర్మపురి పట్టణంలోని స్థానిక అంబేద్కర్



విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మొదట అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విప్ మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని,భారత రాజ్యంగ నిర్మాత, న్యాయవాది,ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత,సంఘ సంస్కర్త,అధ్యాపకుడు,అంటరానితనం,కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన వ్యక్తి అంబేద్కర్ ని,జవహర్ లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు మొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా అంబేద్కర్ పని చేశారని, డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలకు గాను ఆ మహనీయుడి మరణాంతరం భారత రత్న అవార్డును భారత ప్రభుత్వం ఇవ్వడం జరిగిందనీ,వారు రచించిన రాజ్యాంగం వల్లనే ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యం అయిందని,ధర్మపురిలో అంబేద్కర్ భవనం కావాలని నా దృష్టికి తీసుకురావడం జరిగిందని,వెంటనే అనువైన స్థలాన్ని చూసి 20 లక్షల రూపాయలతో అంబేద్కర్ భవనాన్ని నిర్మిస్తామని,అందులోనే ఒక లైబ్రరీనీ కూడా ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ సభ్యులు,దళిత సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీ ఆధ్వర్యంలో డా బి ఆర్ అంబేద్కర్ జయంతి**

సోమవారం రోజు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ, జయంతి సందర్భంగా, భారతీయ జనతా పార్టీ



ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వారి జన్మదిన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశానికి అంబేద్కర్ అందించిన సేవలను కొనియాడారు. భారత రాజ్యాంగ రూపశిల్పి అని ఈరోజు ప్రపంచ దేశాలు కూడా మన భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తున్నాయని అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆదర్శమూర్తి అని అన్నారు. బోధించు, సమీకరించు, పోరాడు అని నినాదంతో ముందుకు సాగి రిజర్వేషన్ల ద్వారా బడుగు బలహీన వర్గాల ప్రజలకు వెనుకబడిన వర్గాల ప్రజలకు ఉన్నత స్థాయి విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించారని అన్నారు. దేశం కోసం కోసం నిరంతరం శ్రమించిన దర్శనికుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కుమ్మరి తిరుపతి, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దొనకొండ నరేష్, ధర్మపురి అసెంబ్లీ కోకన్వీనర్ బండారి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఓరగంటి చంద్రశేఖర్, ధర్మపురి పట్టణ మాజీ అధ్యక్షులు బెజ్జారపు లవన్,తిరుమందాసు సత్యనారాయణ, సీనియర్ నాయకులు, పోగుల గుండయ్య, పల్లర్ల సురేందర్, స్తంభంకాడి శ్యామ్, తోట శ్రీనివాస్, బాకీ రాజేష్, మండలోజు సూరజ్, సంగీ మాధవ్, దివిటి శ్రీధర్, అప్ప మల్లేష్, వెనగందుల ప్రణీత్, శ్యామ్ రావు నాగులు, ఠాకూర్ రాకేష్, బొల్లారం ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ ఆశయ సాధన కోసం అందరం కృషి చేయాలి

టిపిటిఎల్ఏ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

టి పి టి ఎల్ ఎ అధ్యక్షుడు రహమాన్

జమ్మికుంట, ఏప్రిల్14( ప్రజాజ్యోతి ): జమ్మికుంట పట్టణంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు



రహమాన్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులతో కలిసి స్థానిక స్రవంతి జూనియర్ కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా అధ్యక్షుడు రహమాన్ మాట్లాడుతూ అంబేద్కర్ ఎన్నో ఉన్నత పదవులను సైతం తునప్రాయంగా త్యజించి తన జీవితాన్ని అంకితం చేస్తూ ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులు లభించడానికి, చట్టం ముందు అందరూ సమానులేనని చాటడానికి, అస్పృశ్యత నేరం అన్న అంశాన్ని చట్టబద్ధం చేయడానికి ఆయన చేసిన కృషి మూల కారణమని పేర్కొన్నారు. భారతదేశ ప్రథమ న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ రచన సంఘ అధ్యక్షునిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని చెప్పారు. తరతరాలుగా మతం పేరుతో బూజు పట్టిన భావాలతో తోటి వారిని ముఖ్యంగా మహిళలను విచక్షణకు, అవమానాలకు, అన్యాయానికి, అత్యాచారాలకు గురి చేస్తున్న వ్యవస్థపై పోరాటంలో భాగంగా



ఆయన హిందూ కోడ్ బిల్లును రూపొందించారన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పరిరక్షణ కోసం కృషి చేయాలని తెలిపారు.... ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు చల్లూరి సాధయ్య, పోలు రాజశేఖర్, ఉపాధ్యక్షులు ధబ్బెట సతీష్, అన్నబోయిన రాజేందర్, శ్రీధర్ రెడ్డి, హెచ్పిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, చుక్కా భాస్కర్, మీడియా కన్వీనర్ అంకూస్,ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఈదునూరి రాజేష్,మంజూష, సతీష్ కుమార్ ఇతర సభ్యులు పాల్గొన్నారు..

## నారాయణపూర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

సుల్తానాబాద్ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి



వేడుకలను సోమవారం సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ కొత్తపేట అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించారు ముఖ్య అతిథులుగా గ్రామ మాజీ ఎంపీటీసీ మండల రమేష్ పొన్నం చంద్రమౌళి మాజీ సర్పంచ్ గుడుగుల సతీష్ దేవేందర్ రావు తోపాటు వివిధ ప్రజా పతినిధులు పాల్గొన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మండల రమేష్ గుడుగుల సతీష్ మాట్లాడుతూ. భారత రాజ్యాంగ రచనలో కీలక పాత్ర పోషించి, దళితులు ఇతర అణగారిన వర్గాల హక్కుల కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన డాక్టర్ అంబేద్కర్ భారత సమాజానికి అందించిన సహకారం ఎనలేనిదాని. సమానత్వం సామాజిక న్యాయం అనే ఆయన విలువలను నిలబెట్టాలని కోరారు సమాజంలోని



అంటరానితన్నాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలిగేటి సదానందం ఆకుల రాజయ్య గాలి పెల్లి రాజమల్లు కల్లెపెల్లి శంకర్ చంద్రయ్య రమేష్ శంకర్ రాజయ్య నంబయ్య శ్రవణ్ మహేందర్ దేవేందర్ దుర్గ రాజ్ మహేష్ వినోద్ రాకేష్ రాకేష్ పృధ్వీరాజ్ తిరుపతి రవి అనిల్ కనకయ్య ఓదెలు దుర్గ స్వామి రాజమల్లు లవయ్య తో పటు పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు అంబేద్కర్ కాలనీ ప్రజలు అధికారులు పలువురు పాల్గొన్నారు

## అంబేడ్కర్ ను భారతరత్నతో గౌరవించింది బిజెపి

చొప్పదండి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):

బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చొప్పదండి బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు

.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చెపూరి సత్యనారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ ను భారతరత్నతో సత్కరించింది కేవలం బిజెపి పార్టీ మాత్రమేనని, దళితుల పట్ల పథకాల రూపంలో అనేక నూతన ఉరవడికి దళిత అభ్యున్నతికి అనేక పథకాలను రచించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ లేకుంటే నేను ప్రధానమంత్రి అయ్యే అవకాశం ఉండకపోయేది అని ప్రశంసించారు .బాబాసాహెబ్ పార్లమెంటులో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించిన సేవలను గుర్తు తెచ్చుకున్నారు. దేశంలోని మధ్యతరగతి ప్రజలలో పేద ప్రజలలో ఉన్నటువంటి మెజారిటీ ప్రజలు దళితులకు మహిళలకు బిజెపి ప్రభుత్వం అండగా నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్ ,నాయకులు మంచి కట్ల మల్లేష్ , జిట్టా కుమార్, చల్లా అనూష్, వడ్లూరి సుధాకర్, శులువ సంతోష్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమ్మతల్లి దేవాలయాన్ని దర్శించుకున్న మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల అర్బన్,ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి)

సోమవారం రోజు జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల హనుమాజీపేట





గ్రామాలలోని పెద్దమ్మ తల్లి భీమన్న దేవాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్.ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు ఆనంద రావు పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు గంగారెడ్డి,అరె తిరుపతి, అరె రవి,గంగాధర్,నరేష్,రమేష్, మధు,శాంత,లింగం,తోట మహేష్, రాజం తదితరులు ఉన్నారు.

## శ్రీ చైతన్య కళాశాలలో జాబ్ మేళా

చొప్పదండి, ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి):

చొప్పదండి పట్టణం లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఈ నెల 17వ తేదిన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు కళాశాల యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ జాబ్ మేళాకి ప్రస్తుత, గత సంవత్సరం ఇంటర్ లోఎం పి సి, బై పి సి లో 60 శాతం తో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 17వ తేదీన ఉదయం 8.30 గంటల వరకు కళాశాలలో హాజరుకావాలని, ఎస్ఎస్సి, ఇంటర్ ఫస్టియర్, ఆధార్ కార్డు జిరాక్స్ లు తీసుకొని రాగలరని సూచించారు.

## సైనిక్ పాఠశాలలో అంబేద్కర్ జయంతి

చొప్పదండి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి): చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక




పాఠశాలలో సోమవారం అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ జి కాళహస్తి అంబేద్కర్ విగ్రహానికి ఫోటోకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న ప్రభుత్వ విప్

కొనరావుపేట: ఏప్రిల్. 14(ప్రజా జ్యోతి)

మండల లోని వెంకటరావుపేట గ్రామానికి చెందిన సింగిల్ విండో మాజీ చైర్మన్ కేతిరెడ్డి లక్ష్మారెడ్డి (59)గుండెపోటుతో మృతి చెందగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి అంతిమయాత్రలో పాల్గొని వారి భౌతికాయానికి నివాళులు అర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు..



## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
విద్యుత్ శాఖ ఖమ్మం ఆధ్వర్యంలో సోమవారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జన్మదిన వేడుకలను పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించినారు. ఈ



సందర్భంగా దేశానికి చేసిన సేవలను తన రాజ్యాంగ రచన ద్వారా అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం అవమానాలు భరించి దేశాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టడానికి దోహదం చేశారని కొనయాడినారు. ఈ కార్యక్రమంలో... సూపరిండెంట్ ఇంజనీర్ , శ్రీనివాసా చారి , డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ .బాబురావు, విజిలెన్స్ డిఇ వెంకటేశ్వరరావు, రూరల్ డివిజనల్ ఇంజనీర్,సిహెచ్ నాగేశ్వరావు, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకులు కే. రామారావు. స్. రామారావు, సిహెచ్. రవి, దేవాహంస, వెంకటరమణ, అకౌంట్స్ ఆఫీసర్లు మురళి, శ్రీధర్, , ఏ డి ఈ లు ఖాదర్ బాబా, నాగార్జున, పురుషోత్తం, , రవికుమార్, ప్రసాద్ ,పద్మ, సాయి, అనంత ప్రకాష్, నరేష్, రామయ్య, కిరీట చారి, వెంకటరమణ, భాస్కర్, రాజరత్నం, జగన్, చంటి, కే .రమేష్ దశరథ్, తదితరులు పాల్గొని, నివాళులు అర్పించి ఆయన చేసిన కృషిని కీర్తించినారు.

## మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
రాజ్యాంగ నిర్మాత, సామాజిక సంస్కర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ



ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సమాజంలో నిరుపేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు.

## బెటాలియన్ లొ ఘనంగా అంబేత్కర్ జయంతి వేడుకలు

సత్తుపల్లి ఏప్రియల్14(ప్రజా జ్యోతి).
మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల 15వ ప్రత్యేక పోలీసు పటాలము,



ఘనంగా శ్రీ డా.బి.ఆర్.అంబేత్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పటాలపు అదనపు కమాండెంట్ శ్రీ ఎ.అంజయ్య పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్య అతిథి అయిన పటాలపు అదనపు కమాండెంట్ శ్రీ ఎ. అంజయ్య మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద లికిత భారత రాజ్యాంగం యొక్క నిర్మాణములో ఆయన పాత్ర,నిమ్న వర్గాల హక్కుల సదనకై చేసిన సేవలు వర్ణనాతీయుతం అని కొనియాడరు. ఉపాద్యాయునిగా,లాయర్ గా,మంత్రిగా,రాజకీయ పార్టీ స్తాపకుడిగా,పత్రిక వ్యవస్తాపకుడిగా, ఉద్యమ కారునిగా భాహుముఖ పాత్రలు పోషించి అందరికీ ఆదర్శమూర్తి అయిన భారతరత్న శ్రీ డా.బి.ఆర్.అంబేత్కర్ గారి ఆశయసాధనాకై ప్రతిఒక్కరు కృషి చేయాలని పిలుపునివ్వటం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్.ఐ లు, మరియు ఆర్.ఎస్.ఐ లు పటాలపు ఇతర అధికారులు మరియు సిబ్బందిపాల్గొన్నారు.

## ఖమ్మం నగరపాలక సంస్థలో శానిటేషన్ సిబ్బందికి యూనిఫాం పంపిణీ

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి
ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఈ రోజు శానిటేషన్ సిబ్బందికి యూనిఫాంలు పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్





కమిషనర్ అభిషేక్ అగస్త్య పాల్గొని మహిళా సిబ్బందికి చీరలు, పురుషులకు ప్యాంట్-షర్టులు అందజేశారు. అదనంగా శానిటేషన్ సిబ్బందికి కోకోనట్ ఆయిల్ బాటిల్స్, సబ్బులు వంటి అవసరమైన వస్తువులు కూడా అందజేయడం జరిగింది.

# డబుల్ రిజిస్ట్రేషన్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

అక్రమ నిర్మాణాలకు అనుమితిచ్చిన మున్సిపల్ అధికారులను సస్పెండ్ చేయాలి
నాలుగేళ్లుగా ఫిర్యాదులు చేసిన పట్టించుకోని జిల్లా అధికారులు
విలేకరుల సమావేశంలో సేవా అధ్యక్ష కార్యదర్శులు కొణిదెన మురళి, లక్ష్మారెడ్డి ఆవేదన

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామంలో టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కొనుగోలు చేసిన 55 ఎకరాల భూమిలో కొంత భాగాన్ని కొందరు అక్రమ పద్ధతిలో నకిలీ పహాణి సృష్టించి డబుల్ రిజిస్ట్రేషన్ చేసినవారు, చేయించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు 'స్మాల్ ఎంటిటైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్' (సేవా) అధ్యక్ష, కార్యదర్శులు కొనిదెన మురళి, బి. లక్ష్మారెడ్డి లు ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామ సర్వేనెంబర్ 138 నుండి 145, 159, 160 లలో 55 ఎకరాల భూమిని టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ వారు 1987 సంవత్సరంలో అట్టి భూమిని కొనుగోలు చేసి, ప్లాట్లుగా విభజించి ఉద్యోగులకు ఇవ్వడం కోసం రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. కాగా వీటిలో కొంత భాగాన్ని కొందరు వ్యక్తులు నకిలీ పహాణిలు సృష్టించి ఖమ్మం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ సహకారంతో 2018-19 సంవత్సరంలో అక్రమ పద్ధతిలో డబుల్ రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా డబుల్ రిజిస్ట్రేషన్ చేయడం, దానికి ఖమ్మం కార్పొరేషన్ అధికారులు కూడా అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం పిఏమ్ఎల్ఏ - 2002 చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై విచారణ చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసిన స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 'భూ భారతి' చట్టం వచ్చిన నేపథ్యంలో ఇప్పటికైనా జిల్లా అధికారులు విచారణ చేసి




బాధితులకు న్యాయం చేయాలని కోరారు. 1987లో ఇంటి నిర్మాణం కోసం భూమిని కొనుగోలు చేసుకున్న కొందరు చిరుద్యోగులు నేడు ఆ భూమిలో సొంత ఇల్లు నిర్మించుకోలేని పరిస్థితిలో ఉన్నారు. పదవీ విరమణపొంది ఆర్థిక, శారీరక ఇబ్బందుల్లో ఉన్నారని, వారి పరిస్థితిని అర్థం చేసుకొని న్యాయం చేయాలని వారు కోరారు.

# కోట్లాదిమంది జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయులు

భారతజాతి గర్వించదగిన మహోన్నత వ్యక్తి ఆదర్శప్రాయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్
కూసుమంచి మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

కూసుమంచి ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి:
కూసుమంచి మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.





కూసుమంచి మండల కేంద్రంలో డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలోని అంటరానితన్నాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు. అనంతరం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో డా. బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, డా. బి. ఆర్. అంబేద్కర్ అణగారిన వర్గాల ఆశ జ్యోతి అని, మనందరం ఇంతలా స్వేచ్ఛ గా



జీవిస్తున్నాము అంటే అయన పెట్టిన బిక్షే అని ఎంతగానో కొనియాడారు. కార్యక్రమంలో కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సి డి సి చైర్మన్. సూర్యనారాయణ రెడ్డి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నెలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సుధీర్ రెడ్డి ఉపేందర్, మండల అధ్యక్షుడు మట్టే. గురవయ్య, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సెట్ రామ్ నాయక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండ శ్రీనివాసరావు, మండల ఎస్సీ సెల్ మహిళా నాయకురాలు. దుంపల వసంత, నాయకులు మాదాసు. ఉపేందర్, మంకెన వాసు, భారీ వీరభద్రం, కంచర్ల జీవన్ రెడ్డి,వెంకట్ రెడ్డి, మోదుగు వీరభద్రం, రామారావు, రామ్ కుమార్, కోటేశ్వరరావు, రవి, నాగయ్య, ఉప్పయ్య, చాట్ల పరశురాం, చెన్ను. వెంకటరమణ, ఎన్ ఎస్ యు ఐ వెంకట్, దామోదర్, వెంకన్న, కొండ మైపాల్, వీరు, జనార్దన్ గౌడ్, విష్ణు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నపురెడ్డిపల్లిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి :
అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని మెయిన్ సెంటర్ వద్ద అంబేద్కర్ యూత్ కమిటీ తరపున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా స్థానిక ఎస్సై చంద్రశేఖర్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, జై భీమ్ జై బాబు జెండాన్ని ఆవిష్కరించారు.
అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇప్పుడున్న విద్యార్థులు, యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులకు ముందుకు వెళ్లాలని ప్రసంగించారు. అంబేద్కర్ యువ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు ర్యాలీని నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరసా వెంకట్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కేకు కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయిని బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు మల్లెల నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ప్రియాంక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆరోగ్య కేంద్రం సిబ్బందితో కలిసి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించినారు. డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కూడా పిలువబడే డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్, ప్రఖ్యాత భారతీయ న్యాయవేత్త, ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్త, రాజకీయ నాయకుడు. ఏప్రిల్ 14, 1891న మహారాష్ట్ర లో మోవ్‌లో జన్మించిన ఆయన భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో , సామాజిక న్యాయం, సమానత్వం కోసం వాదించడంలో కీలక పాత్ర పోషించారు. భారత రాజ్యాంగ ప్రధాన శిల్పి: అంబేద్కర్ ముసాయిదా కమిటీకి అధ్యక్షత వహించారు. సామాజిక న్యాయం, సమానత్వం, వ్యక్తిగత హక్కుల కోసం నిబంధనలను చేర్చడాన్ని పాటుపడినారు. సామాజిక సంస్కర్త: ఆయన కుల వ్యవస్థ, అంటరానితనం, వివక్షకు వ్యతిరేకంగా పోరాడారు. అణగారిన వర్గాలకు విద్య, ఆర్థిక సాధికారతను ప్రోత్సహించారు. ఆర్థిక ఆలోచనాపరుడు: భారతదేశ ఆర్థిక వ్యవస్థను పెంచడానికి అంబేద్కర్ పారిశ్రామికీకరణ, వ్యవసాయ వృద్ధి, విద్య, ప్రజారోగ్యంలో పెట్టుబడిని నొక్కిచెప్పారు. న్యాయ మంత్రి: ఆయన జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో పనిచేశారు. హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెట్టారు. మహిళల హక్కులు, సామాజిక సమానత్వం కోసం పోరాడినారు.

### పురస్కారాలు:

- భారతరత్న: అంబేద్కర్ మరణానంతరం 1990లో భారతదేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని పొందారు.
- లక్షలాది మందికి ప్రేరణ: ఆయన బోధనలు, వారసత్వం భారతదేశం అంతటా సామాజిక ఉద్యమాలు, విద్య, సాధికారత కార్యక్రమాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని డాక్టర్ ప్రియాంక తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# చోరీ చేసిన నిందితుడి అరెస్టు

- 19.9 తులాల బంగారం, 20తులాల వెండి స్వాధీనం
- 24 గంటల్లో కేసును ఛేదించిన ఇల్లెందు పోలీసులు
- పోలీసులకు రివార్డు అందజేసిన డీఎస్పీ

ఇల్లెందు, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి:
ఈనెల 12న తెల్లవారుజామున పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఓ ఇంట్లో దొంగతనం చేసిన నిందితుడి అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 19.9 తులాల బంగారం, 20 తులాల వెండి స్వాధీనం చేసుకున్నట్లు



ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి వివరాలు వెల్లడించారు. ఈనెల 12వ తేదీ తెల్లవారుజామున కొత్త బస్టాండ్ సమీపంలోని పెద్దపల్లి కుమారస్వామి ఇంట్లో చోరీ జరిగినట్లు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి, నిందితుడి ఆచూకీ కోసం ఎస్ హెచ్ ఓ బత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో 4 బృందాలను పంపినట్లు తెలిపారు. ఈనెల 14న బుగ్గ వాగు బ్రిడ్జి వద్ద ఇల్లందు ఎస్ఐ వాహనాల తనిఖీలు చేస్తున్న క్రమంలో హైదరాబాద్ ఉప్పు గూడకు చెందిన కోరి రాహుల్ (23) అనుమానాస్పదంగా కనిపించడంతో పాటు కంగారు పడుతున్నట్లు గమనించి అతని వద్ద ఉన్న బ్యాగును చెక్ చేయడం జరిగిందన్నారు. ఆ బ్యాగులో 19.9 తులాల బంగారం, 20 తులాల వెండి ఉందని, ఇది ఎక్కడిదని అడుగగా దొంగతనం చేశానని అంగీకరించినట్లు పేర్కొన్నారు. వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించి పూర్తిస్థాయిలో విచారించడం జరిగిందన్నారు. నిందితుడు కోరి రాహుల్ పై ఇప్పటికే 6 కేసులు ఉన్నాయని, పలుమార్లు జైలు శిక్ష సైతం అనుభవించాడని తెలిపారు. ఏది ఏమైనా 24 గంటల్లో భారీ చోరీని ఛేదించిన ఇల్లెందు సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐలు నాగుల్ మీరా పఠాన్, సూర్యం, సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్




అభినందించారని డిఎస్పి తెలిపారు. 19.9 తులాల బంగారం, 20 తులాల వెండి చోరీ విషయంలో సమయస్ఫూర్తితో చాకచక్యంగా నిందితుడిని పట్టుకున్న పోలీసులకు రూ. 1000 రివార్డును ఎస్పి ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రబాను అందజేశారు. ఈ సమావేశంలో సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐలు నాగుల్ మీరా పఠాన్, సూర్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## నగర పాలక సంస్థ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్



అభిషేక అగస్త్య మున్సిపల్ సిబ్బందితో కలిసి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు అంబేద్కర్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం కుల వివక్షత ను నిర్మూలించడానికి ఎంతో కృషి చేశారు మనమందరం కూడా అదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆసియా సాధనలో మనమంతా కలిసికట్టుగా ఉండాలి ఆయన జీవితం మనకు ఆదర్శం ఆయన రాసినటువంటి అనైలేషన్ ఆఫ్ క్యాస్ట్ పుస్తకం ప్రతి ఒక్కరు చదివి ఆయన అడుగుజాడల్లో నడవాలి అని కమిషనర్ గుర్తు చేసుకున్నారు.

## అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకలు

సత్తుపల్లి ఏప్రియల్14(ప్రజా జ్యోతి):
పట్టణ శివారులో గలశ్రీ హరి హరాత్మజా అయ్యప్ప స్వామి దేవాలయం నందు అయ్యప్ప స్వామి పుట్టినరోజు ఉత్సవాలలో భాగంగా సోమవారం విష్యు దర్శనం సందర్భంగా మహా పడిపూజ, అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేయడమైనది. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ వెంకట సురేష్



ఆచార్యులు అర్చకత్వంలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమం, శ్రీ ద్రోనంరాజు మల్లికార్జున శర్మ గురు స్వామి శిష్య బృందంచే సంకీర్తన నిర్వహించారు. భక్తులు స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణాలు చెబుతూ మహా పడిపూజ తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమంలో అయ్యగారు పేట మహిళా భక్తులు సేవలందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ దోసపాటి అమరలింగేశ్వర రావు, కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు,సభ్యులు రావి నాగేశ్వరరావు,గుడిమెట్ల సోమేశ్వరరావు,భీమిశెట్టి శ్రీనివాసరావు, దురిసేటి శ్రీనివాస్, రేపాకల శ్రీనివాస్, పోలిశెట్టి శ్రీ శివకుమార్, గుడిమెట్ల కిషోర్,మిరియం సురేష్,తలసిల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి:
పాల్వంచ పట్టణంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరయ్యారు. తొలుత అంబేద్కర్ విగ్రహాన్ని



పూలమాల వేసి నివాళులార్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ స్ఫూర్తినీ ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం వల్లే నేడు మనం స్వేచ, స్వాతంత్ర, సంక్షేమ ఫలాలు పొందుతున్నాము అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫీడ్ మాజి డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ రావు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

ఇల్లందు, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి:
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జెకె కాలనీలో



గల అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి మాదిగ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవి, నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ చిన్నతనంలోనే అంటరానితనాన్ని ఎదుర్కొన్నాడని, అతను వేరే పిల్లలతో కలవకుండా, మాట్లాడకుండా పాఠశాల గదిలో ఒక మూల కూర్చోబెట్టారని, ఆయన దళితులపై అంటారానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. స్వాతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యంగ శిల్పి అని, అంబేద్కర్ కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి, లండన్ విశ్వవిద్యాలయం నుండి డీఎస్సీ (డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించరన్నారు. అంబేద్కర్ న్యాయ సామాజిక ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశారని, ఆయన మొదట్లో న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పనిచేశారని, అనంతరం భారత దేశ స్వాతంత్రం పత్రికల ప్రచురణ దళితుల సామాజిక రాజకీయ హక్కులు భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాదిగ జెఏసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గీర్వాణి పాఠశాలలో డాక్టర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు

చొప్పదండి, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి): చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ భారతదేశపు మొట్టమొదటి న్యాయవాదని, ఆర్థిక శాస్త్రవేత్త రాజకీయ శాస్త్రవేత్తని, మన దేశానికి స్వాతంత్రం వచ్చాక అంబేద్కర్ మొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా పనిచేశారని చెప్పారు. అంటరానితనం, దళిత కుల,మత



వర్గ ,వర్ణ భేదాలు ఉండొద్దని ,అందరూ సమానమేనని కుల నిర్మూలన కోసం ఎంతగానో శ్రమించి, ప్రత్యేకంగా రాజ్యాంగాన్ని రూపొందించారు. భారతదేశ చరిత్రలో బి.ఆర్. అంబేద్కర్ చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడని , అంబేద్కర్ చేసిన విశేష కృషికి తన జన్మ దినోత్సవాన్ని అంబేద్కర్ జయంతిగా జరుపుకుంటామని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ లు కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత ,సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ ,సంజన, అనూష, వనజ, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయంలో యంత్ర ప్రతిష్టాపన

కోనరావుపేట: ఏప్రిల్ .14(ప్రజా జ్యోతి) మండలంలోని కొండాపూర్ హనుమాన్ తండా లో హనుమాన్ దేవాలయంలో యంత్ర ప్రతిస్థాపన నిర్వహించారు పుర



ప్రముఖులు గ్రామ ప్రజల మరియు గ్రామ పురోహితులు కొంచకంటి ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతిష్ట లో భాగంగా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు మరియు అన్నప్రసాదం స్వీకరించారు.

## ఇల్లందకుంటలో భక్తులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

ఇల్లందకుంట,ఏప్రిల్14( ప్రజాజ్యోతి ): ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం చంద్ర రథోత్సవం దర్శించుకునే భక్తులకు మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేసినట్లు బిజెపి మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి తెలిపారు..ఈ సందర్భంగా రమణ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ 5వేల మజ్జిగ



ప్యాకెట్స్ పంపించగా బిజెపి నాయకులు కార్యకర్తలు దర్శనానికి వచ్చిన భక్తులకు క్యూలైన్ లలో పంపిణీ చేసినట్లు తెలిపారు..ఈ కార్యక్రమం లో జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, కంకణాల రవీందర్ రెడ్డి, ఎండీ షఫీ, అబ్బిడి తిరుపతి రెడ్డి, బొమ్మడి శ్రీధర్ రెడ్డి, రావుల విజయ్ బాబు, మురహరి గోపాల్,ఉప్పు దుర్గయ్య, కొక్కుల దేవేందర్,జంగం సమ్మయ్య, చదువు సాయిరెడ్డి,వలసాని సునీల్ తదితరులు పాల్గొన్నారు..

## గచ్చీబౌలి భూముల్లో చెట్లను నరకలేదు

మొదటిపేజీ తరువాయి..

మంత్రి శ్రీధర్ బాబు కూడా ప్రధాని మోడీ వ్యాఖ్యలపై స్పందించారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని.. కోర్టు పరిధిలో ఉన్న ఇష్యూపై ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడారని నిలదీశారు. కంచ గచ్చిబౌలిలో అసలు అటవీ భూమి లేదన్నారు. కంచ గచ్చిబౌలి భూములపై బీజేపీ నేతలు తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారని.. వాస్తవాలను మేం కోర్టు ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వాలను బద్నాం చేయకండని హితవు పలికారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతోందని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ మహేష్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. హెచ్‌సియూలో ప్రధాని మోడీ ప్రారంభించిన 5 బిల్డింగులకు అనుమతులు లేవని.. మున్సిపల్, అటవీ, పర్యావరణ పర్మిషన్లు లేకుండానే లేకుండా భవనాలు నిర్మించారని అన్నారు. అలాగే.. మోడీ ఎన్నికల ర్యాలీల కోసం బీజేపీ లక్షల చెట్లను నరికేసిందని ఆరోపించారు. ఐదేండ్లలో 1.09 లక్షల చెట్లు తొలగించామని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వమే చెప్పిందని గుర్తు చేశారు. అంబానీ, అదానీల కోసం బీజేపీ వేల చెట్లను నరికేందన్నారు. చెట్లను నరకడం బీజేపీ సంస్కృతి అని.. చెట్లను నాటడం కాంగ్రెస్ ప్రభుత్వ విధానమన్నారు. ప్రధాని మోడీ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని.. ఆయన గతం మర్చిపోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. అంతకుముందు హర్యానాలో ప్రధాని మోడీ మాట్లాడుతూ.. అడవులపై బుల్డోజర్లను నడిపించడంలో తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ బిజీగా ఉందంటూ కంచ గచ్చిబౌలి భూములను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తాము పర్యావరణాన్ని కాపాడుతుంటే వాళ్లు నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతున్నారని ఆరోపించారు. గ్యారంటీ-ల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చాక ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### అంబేద్కర్ ఆశయ సాధనకై ఏబీవీపీ నిరంతర కృషి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్





ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ మఖ్తల్ శాఖ నగర కార్యదర్శి వంశీ విద్యార్థులకు పుస్తకాలను అందించడం జరిగింది, వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా భారతదేశపు రాజ్యాంగం రాయడం జరిగిందని వారి చేసిన కృషిని త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను నెరవేరుధం అన్ని పిలుపునిచ్చారు. అంబేద్కర్ చిన్ననాటి నుండి కుల వ్యవస్థను ఎదుర్కొంటూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు అన్నారు. కానీ వారు చివరి వరకు పోరాటం చేసి భారతదేశంలో కుల వివక్ష లేకుండా నిర్మూలించడానికి కృషి చేశారు. దేశంలో కులమత బేధాలు లేకుండా ప్రజలందరూ స్వాతంత్రంగా జీవించాలని ఉద్దేశంతో మనకు భారత రాజ్యాంగాన్ని అందించారని తెలియజేశారు. కొంతమంది రాజకీయ నాయకులు వారి రాజకీయ లబ్ధి కోసం అంబేద్కర్ హిందూ వ్యతిరేకని అంబేద్కర్ హిందుత్వాన్ని వదిలి బోధ మతాన్ని స్వీకరించాలని తప్పుడు ప్రచారాలు చేస్తూ ఉంటారు కానీ వాస్తవాలను చూసుకుంటే అంబేద్కర్ హిందుత్వంలో ఉన్న కుల వివక్షను మాత్రమే ఇతరులకు వచ్చారని అలాగే సామాజిక సమర్థత అంటే ప్రతి ఒక్కరూ సమానమని బోధించే బౌద్ధ మతాన్ని స్వీకరించి భారతదేశానికి బుద్ధుని ఆదర్శంగా చూపించారని తెలియజేశారు. అంబేద్కర్ కొందరి వాడని చిత్రీకరించే నేటి సమాజంలో ఏబీవీపీ ఎల్లప్పుడు అంబేద్కర్ సిద్ధాంతాలను ఆశయాలను సాధించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినయ్, చరణ్, నాని సందీప్ నిహాల్ అరవింద్, విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ భీమ్ రెడ్డి, భీమేష్,సత్యగౌడ్, రామాంజి ,శీను, పరశురాం, తెలంగాణ ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం నాయకులు రవీందర్ సార్, నాగార్జున సార్, రాకేష్, నర్సిరెడ్డి, రవీందర్ రెడ్డి,పవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారాన్ని అందుకున్న గిలకత్తుల శ్రీనివాస్

### సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్ వి రమణ చేతులమీదుగా అవార్డుల స్వీకరణ

ఎల్బీనగర్, ప్రజా జ్యోతి ప్రతినిధి: విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాల ఉత్తమ



జర్నలిస్టుల అవార్డులు 2024 - 2025 ప్రధానం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుప్రీంకోర్టు 48 వ మాజీ చీఫ్ జస్టిస్ ఎన్ వి రమణ హాజరైనారు. ఈ సందర్భంగా ఎన్ వి రమణ మాట్లాడుతూ ఒకప్పుడు నేను కూడా పత్రికా విలేకరిగా పని చేశాను, తాను జర్నలిస్టుగా పనిచేసిన రోజులను వారు నెమరు వేసుకున్నారు. విలువలతో కూడిన పాత్రికేయులకు సమాజంలో ఎప్పటికీ గౌరవం ఉంటుందని వారు అన్నారు. పాత్రికేయ రంగంలో ఉన్న అపోహలను తొలగించవలసిన అవసరం మన అందరి పైన ఉందని వారు గుర్తు చేశారు. నిజాలను నిక్కచ్చిగా, నిర్భయంగా రాయగలిగినప్పుడే పాత్రికేయులకు సమాజంలో ఒక మంచి గుర్తింపు లభిస్తుందని వారు తెలియజేశారు. వివిధ రంగాలలో ఉగాది ఉత్తమ అవార్డును అందుకున్న పాత్రికేయ మిత్రులందరికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఉగాది అవార్డును అందుకున్న గిలకత్తుల శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పాత్రికేయ రంగంలో ఉత్తమ జర్నలిస్టులుగా గుర్తించి అవార్డులను ఎంపిక చేసిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకుల కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డుతో పత్రికా రంగంలో ఎంతో ఉత్సాహంగా పనిచేయడానికి ఉపయోగపడుతుందని వారు అభిప్రాయపడ్డారు. గిలకత్తుల శ్రీనివాస్ ను మెమెంటో, ప్రశంసా పత్రం, రూ. 5000/- నగదు బహుమతి, శాలువాతో సత్కరించారు. అవార్డు అందుకున్న శ్రీనివాసును, గడ్డం సత్యనారాయణ, బంధువులు, మిత్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత కంచర్ల అచ్యుతరావు, నిజాం బాబా, శ్యాముల్ రెడ్డి, సురేష్, శిల్పా ప్రియాంక, ఆనం చిన్న, తెలుగు జర్నలిస్టుల సంఘం తెలంగాణ అధ్యక్షుడు గజ్జల శ్రీనివాస్, సుబ్బారావు, రామారావు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్‌కు రక్షణ

మొదటిపేజీ తరువాయి..

గిగ్‌వర్కర్ల చట్టంలో కార్మికుల భద్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలన్నారు. కంపెనీలు, అగ్రిగేటర్లను సమన్వయం చేసేలా కొత్త చట్టం ఉండాలని చెప్పారు. ఈ నెల 25 నాటికి బిల్లు తుది ముసాయిదాను సిద్ధం చేయాలన్నారు. మే డే రోజున చట్టం అమల్లోకి తెచ్చేలా ఏర్పాట్లు చేయాలని కార్మిక శాఖ ఉన్నతాధికారులను సీఎం ఆదేశించారు. ప్రజావాణి పై సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమిక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2023 డిసెంబర్ నుంచి ఇప్పటివరకు 117 సార్లు ప్రజావాణి నిర్వహించామని అధికారులు తెలిపారు. ప్రజావాణిలో 54,619 అర్జీలు ప్రజలు నమోదు చేసుకున్నారు. వీటిలో 68.4శాతం (37384) అర్జీలు పరిష్కారమయ్యాయి. ప్రజావాణి అర్జీలను పరిష్కరించేందుకు మరింత పారదర్శకమైన విధానాలు అమలు చేయాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. ప్రజావాణి డ్యాష్ బోర్డు యాక్సెస్ ను తనకు అందించాలని సీఎం కోరారు. లైవ్ యాక్సెస్ ఉండేలా ఏర్పాటు- చేయాలని అధికారులను ఆదేశించారు. అర్జీల వివరాలతో పాటు-.. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల సమాచారాన్ని ఆన్ లైన్ లో ఉంచాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

## నేడు సీఎం రేవంత్ అధ్యక్షతన సీఎల్పీ భేటీ

మొదటిపేజీ తరువాయి..



విప్‌లు సమాచారమిచ్చారు. తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కీలక ప్రాధాన్యం సంతరించుకున్న సందర్భంలో కాంగ్రెస్ శాసనసభ పక్షం కీలక సమావేశం జరపడం కీలకంగా మారింది. మంగళవారం ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ శాసనపక్ష నాయకుడు రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర రాజకీయ పరిణామాలపై విస్తృతంగా చర్చించనున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు కీలక ప్రజాహిత పథకాలపై సమీక్ష జరుగనుంది. ఈ సీఎల్పీ సమావేశంలో భూభారతి పథకం, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు పథకం, ఎస్సీ అండ్ ఎస్టీ వర్గీకరణ క్యాటగిరైజేషన్ పై చర్చించనున్నారు. ఈ విషయాలే కాక , రాష్ట్రంలో నెలకొన్న ఇతర ప్రాధాన్యమైన అంశాలపై కూడా ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు అభిప్రాయాలు పంచుకోనున్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలతో నేరుగా సంబంధం ఉన్న సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశర చేయనున్న ఈ సమావేశం రాష్ట్ర రాజకీయాల్లో విశేష ప్రాధాన్యం కలిగినదిగా భావిస్తున్నారు.

## ఏజెన్సీ ప్రాంతాల్లో ఇటుక బట్టీల దందా

- అడవికి ఆనుకొని ఉన్న గిరిజ న ప్రాంతాల్లో అక్రమ దందా
- అనుమతులు లేకుండా బహి రంగ వ్యాపారం
- ఏజెన్సీ చట్టాలకు తూట్లు
- వెదజల్లుతున్న కాలుష్యం
- గిరిజనుల ప్రాణాలతో చెలగా టం
- హైకోర్టు ఆదేశించినా పట్టించు కోని అధికారులు
- జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ లకు హైకోర్టు నోటీసులు

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 13 ( ప్రజాజ్యోతి ): ఆదిలాబాద్ జిల్లాలోని పచ్చని అడవుల్లో ఇటుక దందా జోరు గా సాగుతోంది. చుట్టూ అడవు లు, చల్లని, స్వచ్ఛమైన వాతా వరణం, ఆహ్లాదానిచ్చే చల్లని గాలులు, అడవి జంతువుల అరుపులు, రకరకాల పక్షుల కూతల మధ్య నివాసాలు ఏ ర్పాటు చేసుకొని జీవిస్తున్న గిరి జనుల జీవితాల ను ఇటుక బట్టీలు ఛిద్రం చేస్తున్నాయి. ఏ జెన్సీ ప్రాంతాల్లోని గిరిజనుల అభివృద్ధి తోపాటు వారి సంక్షే మానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు కోట్లాది రూపాయలు వెచ్చి స్తున్నాయి. గిరిజన గ్రామాల్లో గిరిజనులకు ఎలాంటి వ్యాధు లు సోకకుండా, ఇక్కట్లను ఎ దుర్కోకుండా అనేక వసతులు ఆసుపత్రులను సైతం ఏర్పాటు చేసి ప్రత్యేక వైద్య కార్యక్రమాల ను అందించే లక్ష్యంతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నా రు. గిరిజనుల సంరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనే క ప్రయత్నా లు చేస్తుంటే కొంద రు వ్యాపారులు అడవులే ల క్ష్యంగా, గిరిజన గ్రామాలు, ఏజె న్సీ ప్రాంతాలే లక్ష్యంగా వాతా వరణాన్ని కలుషితం చేసే వి ధంగా వ్యాపారాలు చేస్తూ అ మాయక గిరిజనుల ఆరోగ్యా లను చెడ గొడు తున్నారు. ఏ జెన్సీ ప్రాంతాల్లో అనుమతు లు లేకుండా గిరిజనులకు ఎ లాంటి హానీ కలిగించే, నష్టం వాటిల్లే వ్యాపార సంస్థలు తెరి చి వ్యాపారం చేయరాదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలాంటి చట్టాలు రూపొందించి అమలు చేస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతా ల్లో అధిక శాతం గిరిజనులకే అవకాశం ఇస్తూ వారిని ఆర్థికం గా అభివృద్ధి చెందడం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకువస్తుంది. అయితే కొంద రు గిరిజనేతర బడా వ్యాపారు లు ఏజెన్సీ ప్రాంతాలు లక్ష్యం గా ఏజెన్సీ నిబంధనలకు విరు ద్ధంగా ఇటుక బట్టీలను ఏర్పా టు చేస్తూ గిరిజనుల ఆరోగ్యా లతో చెలగాట మాడు తున్నా రు. వ్యాపారమే ధ్యేయంగా త క్కువ కాలంలో ఎక్కువ సంపా దనే లక్ష్యంగా ఏజెన్సీ గ్రామాల ను ఎంచుకొని ఇటుక బట్టీల దందా ఈ మధ్యకాలంలో జో రుగా సాగుతోంది. అటవీ ప్రాం తాల్లో ఉన్న ఏజెన్సీ గ్రామాల లో ఇటుక బట్టీలు ఏర్పాటు చే సి వ్యాపారం చేయడానికి ముందుగా అటవీశాఖ, రెవె న్యూ, భూగర్భ గనుల, అగ్ని మాపక, గిరిజన చట్టాలకు లోబడి తదితర శాఖల అధి కారుల అనుమతులు తీసుకో వాల్సి ఉంటుంది. ఏజెన్సీ ప్రాం తాల్లో అటువంటి వ్యాపా రాల కు ఏజెన్సీ చట్టాల ప్రకారం స్థా నిక అధికారులకు అనుమతు లు ఇచ్చే అధికారం కూడా లే దు. కొందరు వ్యాపారులు ప్రభు త్వ, ఏజెన్సీ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కి విచ్చ ల విడిగా ఏజెన్సీ ప్రాంతాలలో ఇటుక బట్టీలను ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున అక్రమ దందా కు ఎగబడుతున్నారు. అడవుల్లో లభించే వనరులను గుట్టు చ ప్పుడు కాకుండా అటవీశాఖ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారుల తో మిలాక త్ అయి విచ్చలవిడిగా నిబం ధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలను ఏర్పాటు చేస్తున్నా రు. ఏజెన్సీ ప్రాంతాల్లో అమా యక గిరిజనులకు డబ్బులు ఎరచూపుతూ అతి తక్కువ కూలీ చెల్లిస్తూ ఉపాధి ఆశ చూ పుతూ వారి వనరులను దోచు కుంటూ కోట్లాది రూపాయలు వెనకేసుకుంటున్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఇటుక బట్టీలు ఏ ర్పాటు చేయడం కోసం ముం దుగా గిరిజనులే గిరిజ నాభి వృద్ధి శాఖకు దరఖాస్తు చేయా



ల్సి ఉంటుంది. గిరిజన సంక్షేమ శాఖ అనుమతుల మేరకు, గిరిజన చట్టాల ప్రకారం గిరి జన ప్రాంతాల్లో ఇటుక బట్టీలు ఏర్పాటు చేసుకొని అందులో స్థానిక గిరిజనులకు ఉపాధి అ వకాశాలు చూపే విధంగా ఇ టుక బట్టీలు ఏర్పాటు చే యా ల్సి ఉంటుంది. అటువంటి నిబంధనలు ఏమాత్రం పట్టిం చు కోకుండా సుదూర ప్రాంతా ల నుంచి అటవీ ప్రాంతాల్లోని ఏజెన్సీ గ్రామాలలో బడా వ్యా పారులు తిష్ట వేసి గిరిజనుల ను మచ్చిగా చేసుకొని ఏజెన్సీ ప్రాంతాలలో విచ్చలవిడిగా ఇ టుక బట్టీలను ఏర్పాటుచేస్తూ వ్యాపారం కొన సాగిస్తున్నారు. సంబంధిత అధికారులు, కంచె చేను మేసే అన్న చందంలా వ్య వహరించ డం వల్ల గిరిజనుల అభివృద్ధి ఏమోగానీ కనీసం ఏ జెన్సీ భూములకు, చట్టాలకు రక్షణ కూడా ఒక ప్రశ్నార్థకంగా మారుతుంది. ముఖ్యంగా టైగ ర్ జోన్ అటవీ ప్రాంతంలోని అ నేక ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృ ద్ధి కార్యక్రమాలు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేప డుతున్నాయి. అడవుల్లో అడ వి జంతువుల తో పాటు చెట్ల ను కాపాడడం కోసం, గిరిజను ల కు ఉ పాధి కల్పించేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నా యి. అయినప్పటికీ సంబంధి త అధికారుల నిర్లక్ష్యం, అవినీ తి, అక్రమాల వల్ల ఏజెన్సీలో రక్షణ కరువవుతోంది. అటవీ ప్రాంతాల్లోని ఏజెన్సీ గ్రామాల లో నివసించే గిరిజనుల ప్రాణా లకు కూడా రక్షణ లేకుండా పో తోంది. అడవి ప్రాంతాల్లోని ఏ జెన్సీ గ్రామాలలో అమాయక గిరిజనులు అనేక వ్యాధులతో సతమతమవుతున్న ఈ తరు ణంలో బడా వ్యాపారులు ఇ టుక బట్టీలు ఏర్పాటు చేసి వ్యాపారం చేయడం వల్ల ఆ ప్రాంతంలో వాతావరణం పూర్తి గా కలుషితంగా మారి గిరిజ నుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. సరైన పౌష్టి కాహారం లభించక అనేక ఆర్థిక ఇబ్బందులతో సతమత మవు తున్న గిరిజనులు అటవీ ప్రాం తాల్లోని అడవుల్లో లభించే వ నరులతో పొట్ట గడుపుకుంటూ చిరు వ్యవసాయం చేసుకుం టూ నాటు వైద్యంతో సరిపెట్టు కుంటూ కాలం వెళ్లదీస్తున్న ఆ గిరిజనులకు ఇటుక బట్టీలు ఒ క శాపంగా మారుతున్నాయి. సరియైన వసతులు లేక, కనీ సం సరైన రోడ్డు సౌకర్యం లేక కలుషిత నీరుతో సతమతమ వుతున్న గిరిజనులు ఇటుక బట్టీల వల్ల మరిన్ని ఇబ్బందు లను ఎదుర్కొంటున్నారు. ఇ ప్పటికే అడవిలోని ఇసుకను, కలపను, మట్టిని తరలించుకు పోతున్నా పట్టించు కోలేక పో తున్న అధికారులు ఏజెన్సీ అటవీ ప్రాంతాల్లో ఈ అక్రమం గా వెళుస్తున్న ఇటుక బట్టీలను నిర్మూలించలేకపోతున్నారు. ఈ ఇటుక బట్టీలు అధికారుల జేబులు నింపు తున్నట్లు ఆరో పణలు ఉన్నాయి. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఎలాంటి గి రిజన చట్టాల వ్యతిరేక కార్యక లాపాలు చేపట్ట కూడదు. ఆ ఏజెన్సీలోని గిరిజనుల వనరు లను గిరిజనేతరులు ఏమాత్రం తాకవద్దు. కేవలం ఏజెన్సీ చ ట్టాలను కాపాడుతూ గిరిజ నుల అభివృద్ధికి సంబంధించి న కార్యక్రమాలు మాత్రమే చేప ట్టాల్సి ఉ ంటుంది. అయితే సం బంధిత అధికారులు వ్యవహ రిస్తున్న తీరువల్ల ఏజెన్సీ ప్రాం తంలో అనేక ఏజెన్సీ చట్టాల వ్యతిరేక కార్య కలాపాలు కొన సాగడం, ఏజెన్సీ చట్టాల రక్షణ ఒక ప్రశ్నార్థకం గానే మిగిలి పో తుంది. గిరిజన గ్రామాలకు అ డవుల గుండా జరిగే రోడ్ల ని ర్మాణాలను అటవీ శాఖ అధి కారులు పూర్తిగా అడ్డు కుంటు న్నారు. అడవుల్లో అనేక మం ది గిరిజనులు ఏళ్ల కాలం నుం చి నివాసాలు ఏర్పాటు చేసుకొ ని నివ శిస్తున్నారు. కనీసం వా రి నివాస ప్రాంతాలకు కూడా రోడ్డు సౌకర్యాన్ని కల్పించ కుం డా అడ్డు కుంటున్నారు. కనీస రోడ్డు సౌకర్యం లేక అనేకమం ది ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన గ్రామాల ప్రజలు అనేక ఇబ్బం దులు ఎదుర్కొంటున్న తరు ణంలో ఈ ఇటుక బట్టీల వల్ల వెలుస్తున్న కాలుష్యంతో మరి న్ని ఇబ్బందులు ఎదు ర్కొంటు న్నారు. ఈ ఏజెన్సీ ప్రాంతాల నుండి కొందరు అక్రమార్కులు వనరులు సైతం దోచుకు పోతు న్నారు. మట్టి, ఇసుక, కలప పె ద్ద ఎత్తున తరలిస్తున్నా అధికా రులు చూసి చూడనట్లు వ్యవ హరిస్తున్నారు. అంతేకాదు ఈ మధ్యకాలంలో అటవీ ప్రాం తంలోని గిరిజన ఏజెన్సీ ప్రాం తాల్లో పెద్ద ఎత్తున ఇటుక బట్టీ లు వెలుస్తున్నాయి. అది ఎక్క డో మారుమూల ప్రాంతంలో అ నుకుంటే పొర పాటే. సాక్షాత్తు టైగర్ జోన్ రేంజి హెడ్ క్వార్టర్ లోనే ఈ ఇటుక బట్టీలు వెలుగ డం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇచ్చోడ మండలంలోని సిరి చె ల్మ ఏజెన్సీ కేంద్రంలో అనేక ఇ టుక బట్టీలు వెలుస్తున్నాయి. ఇవి పర్యా వరణానికి, గిరిజను ల ఆరోగ్యాలకు పెద్ద ముప్పు ను తెచ్చి పెడుతున్నాయి. ఏజె న్సీ ప్రాంతమైన సిరిచెల్మ చు ట్టు ప్రక్కల ప్రాంతాల్లో ఇటుక బట్టీలను ఏర్పాటు చేసుకొని పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తు న్నారు. అంతేకాదు ఈ ఏజెన్సీ ప్రాంతంలో అనేక పచ్చని చెట్ల ను సైతం కొల్ల గొడుతున్నారు. అనేక చోట్ల ఏజెన్సీ ప్రాంతం లోని మైదానాలను బొందల గడ్డలుగా మారుస్తున్నారు. ఈ ఇటుక బట్టీల వల్ల పెద్ద ఎత్తున అడవిలో నివసించే జీవకోటికి పెను ప్రమాదం పొంచి ఉన్న ప్పటికీ ఆ ప్రాంతాల్లో నివసిస్తు న్న గిరిజనుల ఆరోగ్యాలకు కూ డా పెను ప్రమాదం పొంచి ఉం ది. గిరిజన సంక్షేమ శాఖ అధి కారులు అటువైపు దృష్టి సా రించలేక పోతున్నారు. ఇటుక బట్టీల తో వెలుస్తున్న కాలు ష్యం కు అనేకమంది గిరిజను లు అనారోగ్యాల పాలవుతు న్నారు. ఇటుక బట్టీల వల్ల ఏ జెన్సీ గిరిజన గ్రామాల్లో నీటి కొరత కూడా అధికమవుతుం ది. వేసవిలో అనేక మంది గిరి జనులు నీళ్ల కోసం మైల్ల దూ రం లో ఉన్న చెరువులు, కుం టల వైపు నీరును వెతుక్కుం టూ వెళ్తారు. చెరువులను, కుంటలను అనుకొని ఈ ఇటు క బట్టీలను వ్యాపారులు ఏ ర్పాటు చేస్తున్నారు. బహి రం గంగా ఇటుక బట్టీలు ఏర్పాటు చేయడం వల్ల నీరు కూడా కలు షితం అవుతుంది. సంబంధిత శాఖల అధికారులు అటువైపు కన్నెత్తి చూడక పోవడం ఆశ్చ ర్యాన్ని కలిగిస్తోంది. రెవెన్యూ భూముల్లో, పట్టా భూముల్లో ఇ టుక బట్టీలు ఏర్పాటు చేసు కు న్నామని అంటూ నిర్వాహకు లు దాట వేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో రెవెన్యూ భూము ల్లో కానీ అటవీ భూముల్లో కా ని నిబంధనలకు విరుద్ధంగా ఎ లాంటి నష్టం, హాని వాటిల్లే కా ర్యక్రమాలు చేపట్టకూడదనే నిబంధనను తుంగలో తొక్కు తున్నారు. ప్రభుత్వ ఆదేశాల ను సైతం బేకాతరు చేస్తున్నా రు. ఈ మధ్యకాలంలో పెద్ద ఎత్తున ఇటుక బట్టీలు వెలసి ఏజెన్సీ ప్రాంతాల ను చిన్నా భిన్నం చేస్తున్నారు. ఇటుక బట్టీల ముసుగులో పెద్ద ఎత్తు న వ్యాపారం చేస్తున్నారు. ము ఖ్యంగా ఏజెన్సీ ప్రాంతం కేంద్రం గా ఈ ఇటుక వ్యాపారం జోరు గా సాగుతోంది. ఇటీవల ఏజె న్సీ ప్రాంతంలో నివ శిస్తున్న అనేక మంది గిరిజను లు ప్ర భుత్వ పెద్దలను కలిసి రోడ్లు, నీటి, వైద్యం, విద్యా సంస్థలు మంజూరు చేపించుకుంటే వ్యాపారులు, అధికారులు నిబంధనలకు తూట్లు పొడు స్తున్నారు. ఏజెన్సీలో పెద్ద మొ త్తంలో ఇటుక బట్టీలు ఏర్పా టు చేస్తే ఎందుకు అడ్డు కోవ డం లేదనే ప్రశ్నలు ప్రతి ఒక్కరి లో ఉత్పన్న మవుతున్నాయి. ఇటుక బట్టీల వల్ల జేబులు నిండుతున్నాయని అందుకని గిరిజనుల ఆరోగ్యాన్ని పట్టిం చు కోవడంలేదని ఆరోపిస్తు న్నారు. ఇకనైనా గిరిజన సంక్షే మ శాఖకు చెందిన ప్రభుత్వ పెద్దలు స్పందించి ఈ ఏజెన్సీ ప్రాంతంలో విచ్చలవిడిగా వెళు స్తున్న ఇటు క బట్టీలను అరిక ట్టి, గిరిజనుల సంరక్షణకు పా టుపడాలని కోరుతున్నారు.

### అధికారుల కు హైకోర్టు నోటీసు లు

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లోని ఏజెన్సీ గ్రామ మైన సిరిచెల్మ లో ఎలాంటి అ నుమతులు లేకుండా అక్రమం గా ఇటుకల బట్టి లు ఏర్పాటు చేశారని, ఏజెన్సీ చట్టాలకు వి రుద్ధంగా వీటిని ఏర్పాటు చేశా రని, వీటికి అధికారుల అండ దండలు ఉ న్నాయని, వెంటనే వాటిని నిలిపి వేయాలని కొంద రు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ను ఆశ్రయించారు. హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీం తో హైకోర్టు జిల్లా కలెక్టర్ తో పాటు ఐటిడిఏ ప్రాజెక్టు అధికా రి, ఆర్డీఓ, స్థానిక తహశీల్దార్ లకు నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. సిరి చెల్మలో దాదా పు 6 ఇటుక బట్టీలు కొనసాగు తు న్నాయని, ఇవి పూర్తిగా ఏ జెన్సీ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయని, వీటిపై వివరణ ఇవ్వాలని హైకోర్టు కో రినట్లు తెలిసింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967